vaarthapatrika.com

# వార్తపత్రిక

జాతీయ తెలుగు దినపత్రిక

vaarthapatrika.com / epaper.vaarthapatrika.com

TS-02-0297488

విలేకరులు కావలెను

వార్తపత్రిక

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న వార్తపత్రిక దినపత్రికలో బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490617567- 87903 15659

ఎడిటర్ : మరే చిన్నబాబు తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 67 మంగళవారం , ఏప్రిల్ 07, 2026 , పేజీలు -08 వెల : 2 /-

## జాబిల్లి చెంతకు ఆర్టెమిస్2




భూమి నుంచి రికార్డు దూరంలో

1970లో అపోలో 13 కంటే 2,500 కి.మీ అదనం

10న పసిఫిక్ మహాసముద్రంలో ల్యాండింగ్ అయ్యే అవకాశం : శాస్త్రవేత్తలు

## తాత్కాలిక కాల్పుల విరమణకు 'నో'

త్వరలో ముసాయిదాపై స్పందిస్తాం : ఇరాన్

హోర్ముజ్‌పై గుత్తాధిపత్య శకం ముగిసిందని స్పష్టీకరణ

ఇరాన్ ఇంటెలిజెన్స్ చీఫ్ మృతి

తాజా భీకర దాడుల్లో 34 మందికి పైగా మరణం

అల్టిమేటంలు, షరతులు, బెదిరింపులు ద్వారా చర్చలు జరపం : ఇరాన్




## రాష్ట్రపతి వద్దకు అమరావతి బిల్లు

- పరిశీలన అనంతరం సంతకం చేసే అవకాశం



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 06 :** రాజధాని అమరావతికి శాశ్వత చట్టబద్ధత కల్పించే దిశగా కీలక ముందడుగు పడింది. పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన మిగతా2లో...

# ఆదిలాబాద్‌కు గోదావరి నీరు పారిస్తా...

తుమ్మడిహట్టి నిర్మించి జిల్లాను సస్యశ్యామలం చేస్తాం

బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాల అభివృద్ధి

ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన

త్వరలోనే జిల్లాకు యూనివర్సిటీ మంజూరు

పర్యాటకంగా, పారిశ్రామికంగా జిల్లా అభివృద్ధి

పిప్రిలో రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి



**ఆదిలాబాద్,ఏప్రిల్ 06 :** గత ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును పక్కనపెట్టి ఆదిలాబాద్ జిల్లాకు అన్యాయం చేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును నిర్మించి ఆదిలాబాద్ జిల్లాలో గోదావరి నీళ్లు పారిస్తుందని చెప్పారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని, ఈ జిల్లాను పర్యాటకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. త్వరలోనే జిల్లాకు యూనివర్సిటీ మంజూరు చేసి శంకుస్థాపన చేస్తామన్నారు. బాసర నుంచి మిగతా2లో...

## ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి

ఆనాటి నేతలు...నేటి మోడీతో మరింత బలోపేతం

47వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పవన్



**అమరావతి,ఏప్రిల్ 06 :** బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోషల్ మీడియా ఎక్స్‌లో శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ 47వ వసంతంలో అడుగిడుతున్న శుభ తరుణాన ఆ పార్టీ పార్లమెంటరీ పక్ష నేత, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, మిగతా2లో...



## ఉమ్మడి పౌరస్మృతి, జమిలి ఎన్నికలు

- అమలు దిశగా కీలక అడుగులు వేస్తున్నాం
- పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేళ ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 06 :** భారతీయ జనతా పార్టీ కీలక ఎజెండాలైన ఉమ్మడి పౌర స్మృతి, ఒకే దేశం, ఒకే ఎన్నికలను అమలు చేసే దిశగా వేగంగా మిగతా2లో...

## హామీలను అమలు చేసిన ఘనత మాది

- పీపుల్స్ మార్చ్‌లో ఇచ్చిన హామీలకు కార్యరూపం
- మాకు వ్యక్తిగత ఎజెండా లేదన్న భట్టి విక్రమార్క



**ఆదిలాబాద్,ఏప్రిల్ 06 :** అధికారంలోకి వచ్చేందుకు నేతలు ఎన్నో హామీలు ఇస్తుంటారని, కొందరు అధికారంలోకి రాగానే వాటిని మర్చిపోతారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తాము అలాంటివాళ్లం కాదన్నారు. తాను చేపట్టిన పీపుల్స్ మార్చ్‌కు మూడేళ్లు మిగతా2లో...

## భారతీయ యువత ఉద్యోగాలు సృష్టించే వారుగా ఎదగాలి : కేటీఆర్



**హైదరాబాద్,ఏప్రిల్ 06 :**భారతీయ యువత కేవలం ఉద్యోగాల కోసం వెతికేవారుగా కాకుండా, పారిశ్రామికవేత్తలుగా మారి ఉద్యోగాలను సృష్టించేవారుగా ఎదగాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు పిలుపునిచ్చారు. అమెరికాలోని ప్రతిష్టాత్మక కొలంబియా యూనివర్సిటీలో నిర్వహించిన 'ఫైర్‌సైడ్ చాట్'లో ఆయన పాల్గొని ప్రసంగించారు.భారత్ ఆర్థిక గమనం, కృత్రిమ మేధ, వ్యవస్థాపకత, మారుతున్న ఉద్యోగ రంగాలపై తన లోతైన విశ్లేషణలను విద్యార్థులతో పంచుకున్నారు. న్యూయార్క్ నగరంలోని కొలంబియా బిజినెస్ స్కూల్ వార్షిక సదస్సులో ప్రసంగించిన అనంతరం ప్రత్యేక చర్చ గోష్టిలో కేటీఆర్ పాల్గొన్నారు. ఐటీ, పారిశ్రామిక రంగాలు, భారతదేశ ప్రగతి, నిరుద్యోగం, యువత, గెలుపు ఓటముల వంటి అనేక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు.గడిచిన దశాబ్ద కాలంలో భారత్ భౌతిక, డిజిటల్ మౌలిక సదుపాయాల రంగంలో అద్భుతమైన ప్రగతిని సాధించిందని పేర్కొన్నారు. 3జీ, 4జీ, 5జీ వంటి టెలికాం సాంకేతికతలను భారత్ ప్రపంచ దేశాల కంటే ముందుగానే అందిపుచ్చుకుందని గుర్తుచేశారు. అయితే, ఇప్పుడు భారత్ ఒక కీలక దశలో ఉందని, ఇతర దేశాల అభివృద్ధి నమూనాలను యథాతథంగా కాపీ కొట్టే పరిస్థితి లేదని అన్నారు. సొంతంగా, వినూత్నంగా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు.ఏఐ ముప్పు పొంచి ఉంది..ఏఐ ముప్పు పొంచి ఉందని, అప్రమత్తత అవసరమని కేటీఆర్ సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పెను మార్పులు తీసుకురాబోతోందని కేటీఆర్ హెచ్చరించారు. ఏఐ వల్ల రాబోయే రోజుల్లో మిలియన్ల కొద్దీ ఉద్యోగాలు ప్రభావితమవుతాయి. ఈ ముప్పు వాస్తవం. చాలా దగ్గరలో ఉంది. ఈ మార్పును తట్టుకోవ డానికి ప్రభుత్వాలు కానీ, సమాజం కానీ ఇంకా సిద్ధంగా లేవని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విప్లవాన్ని తట్టుకోవాలంటే యువత నిరంతరం తమ నైపుణ్యాలను మెరుగుపరుచు కోవాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా తమను తాము మలచుకోవాలని సూచించారు. తాజాగా ఒరాకిల్ సంస్థ భారీ ఎత్తున ఉద్యోగులను తొలగించిన అంశాన్ని కేటీఆర్ ఈ సందర్భంగా ప్రస్తావించారు.హైదరాబాద్ తరహా ఇన్నోవేషన్ హబ్‌లు కావాలి..స్టార్టప్ వ్యవస్థ గురించి మాట్లాడుతూ హైదరాబాద్‌ను ఒక ఉదాహరణగా కేటీఆర్ చూపారు. మిగతా2లో...

## బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఊరూవాడా జెండా ఎగరేసిన పార్టీ శ్రేణులు

రాష్ట్ర కార్యాలయ వేడుకల్లో పాల్గొన్న అధ్యక్షుడు పివిఎన్ మాధవ్

పార్టీ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపిన సిఎం చంద్రబాబు




# నేచర్ క్యూర్‌లో ఈట్ రైట్ మేళా

- పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్, ఏప్రిల్ 06:**ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, పోషకాహారంపై ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేళాలో సోమవారం సాయంత్రం మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. ఉదయం 10 గంటల నుంచి బల్కంపేటలోని నేచర్ క్యూర్ హాస్పిటల్‌లో ఈట్ రైట్ మేళాను నిర్వహించారు. ఈట్ రైట్ మేళాలో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను మంత్రి సందర్శించారు. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలతో పలువురు ఫుడ్ వెంటర్స్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. మి÷‌లలెట్లతో తయారు చేసిన ఆహార పదార్థాలతో ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మిలెట్స్‌తో తయారు చేసిన ఐస్ క్రీమ్, కాఫీ, తదితర పదార్థాలను మంత్రి రుచి చూసి, తయారీ పద్ధతిని అడిగి తెలుసుకున్నారు. పాలు, పండ్లు, కాయగూరలు, మసాల దినుసులు, చిరుధాన్యాలు, టీ పౌడర్ , పప్పు దినుసుల్లో కల్తీని ఎలా గుర్తించాలో మిగతా2లో...



## తమిళనాడులో తండ్రీ కొడుకుల లాకప్‌డెత్ కేసు

- 9మంది పోలీసులకు మధురై కోర్టు ఉరిశిక్ష ఖరారు

**చెన్నై,ఏప్రిల్ 06 :** లాకప్ డెత్ కేసులో మధురై కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. బాధ్యులైన 9మంది పోలీసుకలు ఉరిశిక్ష విధిస్తూ తీర్పుని ఇచ్చింది. తమిళనాడులోని తూతుకుడి జిల్లా సాతాన్‌కుళంకు చెందిన తండ్రీ కుమారుల లాకప్ డెత్ కేసులో మదురై కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తొమ్మిది మంది తమిళనాడు పోలీసులకు మరణశిక్ష విధించింది. 2020 జూన్ 19న లాక్‌డౌన్ సమయంలో అనుమతించిన సమయానికి మించి మొబైల్ షాప్ నడిపారన్న ఆరోపణలతో యజమాని జయరాజ్, మిగతా2లో...

# బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**విజయవాడ,ఏప్రిల్ 06 :** ఏపీ వ్యాప్తంగా బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఊరూ వాడా పార్టీ శ్రేణులు సంబరాలు చేపట్టారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద పార్టీ ఆవిర్భావ వేడుక ల్లో రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ పాల్గొన్నారు. పార్టీ పతాకాన్ని ఎగురవేసి ... నాయకులు, కార్యకర్తలకు స్వీట్‌లు తినిపించారు మాధవ్. నేటి నుంచి గ్రామపంచాయతీల్లో బీజేపీ ఆధ్వర్యంలో 'మన ఊరు.. మన జెండా' పేరుతో కార్యక్రమం ప్రారంభంకానుంది. దేశంలో విచ్ఛిన్నకర రాజకీయాలకు వ్యతిరేకంగా బీజేపీ పోరాటం చేసిందని పీవీఎన్ మాధవ్ తెలిపారు. అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా బీజేపీ అనేక రాష్ట్రాల్లో అధికారాన్ని చేపట్టిందన్నారు. పొత్తులతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్థితి నుంచి సంపూర్ణ మద్దతుగా ప్రభుత్వం ఏర్పాటు అయ్యే వరకు బీజేపీ బలపడిందని చెప్పుకొచ్చారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక శత్రు దేశాలు దాడి చేసేందుకు కూడా వెనక డుగు వేశాయన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక కుల, మత ఘర్షణలు లేవని తెలిపారు. 'సబ్ కా సాత్.. సబ్ కా వికాస్' నినాదంతో బీజేపీ అడుగులు వేస్తోందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధే లక్ష్యంగా అడుగులు వేస్తోందని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే బీజేపీ 47వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. జాతీయవాదమే పునాదిగా, దేశ సర్వతోముఖాభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. బీజేపీ నిర్ణయాత్మక పాలన, ప్రగతి పట్ల ఉన్న నిబద్ధతతో దేశాన్ని శక్తివంతం చేసిందని సీఎం పోస్టు చేశారు. 'భారతీయ జనతా పార్టీ 47వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. జాతీయవాదమే పునాదిగా, దేశ సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్న ఈ పార్టీ.. మన సంస్కృతిని, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేస్తూ, సమగ్ర అభివృద్ధి, దేశ సేవ కోసం నిరంతరం కృషి చేస్తోంది. పార్టీ వ్యవస్థాపక నేతల నుంచి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి, ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ తన నిర్ణయాత్మక పాలన, ప్రగతి పట్ల ఉన్న నిబద్ధతతో దేశాన్ని శక్తివంతం చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో రెట్టింపు వేగంతో పనిచేస్తోన్న ఎన్డీయే డబుల్ ఇంజన్ సర్కార్.. ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందిస్తూ, సహకార సమాఖ్య స్ఫూర్తికి ఉదాహరణగా నిలుస్తోంది. పార్టీ అధ్యక్షుడు నితిన్ నబిన్ నాయకత్వంలో.. దేశ సేవలో బీజేపీ మరిన్ని విజయాలు సాధించాలని, 'వికసిత్ భారత్' లక్ష్యం దిశగా మన ప్రయాణాన్ని మరింత బలోపేతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అంటూ సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు.

# ఆదిలాబాద్‌కు గోదావరి నీరు పారిస్తా...

(మొదటి పేజీ తరువాయి)

భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న ఆలయాలన్నింటినీ అభివృద్ధి చేస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లాపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు పిప్రి నుంచే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ చేపట్టి ప్రజా సమస్యలు తెలుసుకున్నారని ఆయన చెప్పారు. ఆదిలాబాద్ ప్రజలు అమాయకులే కాదు.. నిరంకుశత్వంపై పోరాడిన వీరులంటూ జిల్లా వాసులపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో ముఖ్యమంత్రి, పలువురు మంత్రులు పర్యటించారు. ఈ సందర్భంగా రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రగతి పాలన బహిరంగ సభకు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..2029 వరకు జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల హద్దులు మార్చవద్దని కేంద్రం చెప్పింది. కేంద్రం ఆంక్షలు ఎత్తివేయగానే హద్దులు మారుస్తాం. కాళేశ్వరం కూలేశ్వరం అయ్యింది. గత పాలకులు తుమ్మిడిహట్టిని పక్కనపెట్టి ఆదిలాబాద్‌కు అన్యాయం చేశారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్ట్‌ను నిర్మించి ఆదిలాబాద్‌కు నీళ్లిస్తాం' అని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి ఆదిలాబాద్ దూరంగా ఉంది. కేసులు, అక్రమ నిర్బంధాలకు వ్యతిరేకంగా పోరాడి అధికారంలోకి వచ్చాం. విపక్ష ఎమ్మెల్యేలను శత్రువులుగా కాంగ్రెస్ ప్రభుత్వం చూడదు. బీజేపీ, బీఆర్ఎస్ మాకు రాజకీయ ప్రత్యర్థులు మాత్రమే.. శత్రువులు కాదు. అభివృద్ధి పనుల కార్యక్రమానికి విపక్ష ఎమ్మెల్యేలను కూడా పిలిచాం. గతంలో ముఖ్యమంత్రి వస్తుంటే విపక్ష నేతలను అరెస్టులు, గృహనిర్బంధాలు చేసేవారు. ఇక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేకపోయినా నిధులు ఇస్తున్నాం. మేం పార్టీలు చూడకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం అని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలు చూడటం లేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదు. కానీ మేం పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇప్పటికే రూ.5,400 కోట్లు పేదల ఖాతాల్లో వేశాం. సన్నబియ్యంతో పేదల కడుపు నింపాలనే ఆలోచన గత పాలకులకు వచ్చిందా అని ప్రశ్నించారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలు అమాయకులే కాదు. నిరంకుశత్వం మీద పోరాడిన వీరులు. కుమురంభీం వంటి ఆదివాసీ వీరులు నిజాం నిరంకుశత్వంపై పోరాడారు. ఆదిలాబాద్ జిల్లాకు ఆధునిక విద్య, వైద్యం వంటి సదుపాయాలు ఇంకా దక్కలేదు. ఎన్నో ఒత్తిళ్లు, బెదిరింపులు తట్టుకొని కాంగ్రెస్ కార్యకర్తలు పోరాడారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను శత్రువులుగా చూసే ప్రభుత్వం కాదు ఇది. రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం ఇస్తున్న రాష్ట్రం.. దేశంలో మరొకటి లేదు. యువత మత్తుబాట వదిలి.. మైదానాల బాట పట్టాలని ప్రయత్నం చేస్తున్నాం. ఆదాయం పెంచాలి.. పేదలకు పంచాలి అనే ఆశయంతో ఈ ప్రభుత్వం పని చేస్తోందని రేవంత్‌రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు,కొండా సురేఖ, ఎంపి గోడం నగేశ్, స్థానిక ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ యువత ఉద్యోగాలు సృష్టించే వారుగా ఎదగాలి : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఇంక్యుబేటర్లు, కో-వర్కింగ్ స్పేస్‌లు, మెంటార్ల ప్రోత్సాహం వల్లనే హైదరాబాద్ నుంచి అనేక 'యూనికార్న్' సంస్థలు పుట్టుకొచ్చాయని వివరించారు. దేశంలో వ్యవస్థాపకత పెరగాలంటే కేవలం పథకాలు ఉంటే సరిపోదని, ఒక పటిష్టమైన 'ఎకో సిస్టమ్' అవసరమని అభిప్రాయపడ్డారు.భారతదేశంలో ఉన్న యువ జనాభా ఒక శక్తి అని, అయితే అదే సమయంలో అది ఒక సవాలు అని అభిప్రాయపడ్డారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలంటే కేవలం అవకాశాలు కల్పిస్తే సరిపోదని, సరైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను తయారు చేయాలని సూచించారు. మౌలిక సదుపాయాలు, క్లీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల్లో పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ ద్వారా అద్భుతమైన ఫలితాలను సాధించవచ్చని అన్నారు.

పెద్దగా కలలు కనండి, చిన్న విజయాలకు ఎప్పుడూ సంతృప్తి చెందకండని పిలుపు నిచ్చారు. జీవితంలో ఓటమికి భయపడవలసిన అవసరం లేదని, వైఫల్యం అనేది గెలుపు దిశగా సాగి ప్రయాణంలో ఒక భాగం మాత్రమే అని స్ఫూర్తిని నింపారు. ఆత్మవిశ్వాసం, పట్టుదల, ధైర్యంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు .ఈ కార్యక్రమంలో కొలంబియా యూనివర్సిటీ విద్యార్థులు, మేధావులు, ప్రవాస భారతీయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేటీఆర్

# నేచర్ క్యూర్‌లో ఈట్ రైట్ మేళా

(మొదటి పేజీ తరువాయి)

తెలుపుతూ ఫుడ్ సేఫ్టీ అధికారులు స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఆహార పదార్థాల్లో జరిగిన కల్తీని ఎలా గుర్తించాలో, ఫుడ్ సేఫ్టీ అధికారులు, సైంటిస్టులు మంత్రికి వివరించారు. ఆయా పద్ధతులను ప్రజల్లోకి తీసుకెళ్లి, వారికి అవగాహన కలిగేలా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ అధికారులకు మంత్రి సూచించారు. ఇప్ప పువ్వుతో లడ్డులు, ఇతర ఆహార పదార్థాలను తయారు చేసి.. సక్సెస్‌ఫుల్‌గా బిజినెస్ రన్ చేస్తున్న మహిళా సంఘం సభ్యురాలిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. స్టాళ్ల సందర్శన అనంతరం జరిగిన సభలో స్ట్రీట్ ఫుడ్ వెండర్స్‌కు మంత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు అందించారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ, ఆహార నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్న పలు హోటళ్లు, రెస్టారెంట్ల ప్రతినిధులకు హైజీన్ సర్టిఫికెట్లను మంత్రి అందజేశారు. ఫుడ్ సేఫ్టీ - న్యూట్రీషియన్ ఫుడ్ ట్రైనింగ్‌లో పాల్గొన్న వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఏం తినాలో, ఎంత తినాలో తెలుసుకోవడం ఎంత ముఖ్యమో, మనం తింటున్న ఆహార నాణ్యత గురించి తెలుసుకోవడం కూడా అంతే ముఖ్యం అని పేర్కొన్నారు. 'మంచి ఆహారపు అలవాట్ల గురించి, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాల గురించి తెలుసుకోవడానికి ఈట్ రైట్ మేళా వంటి కార్యక్రమాలు ఇందుకు ఎంతో దోహదపడుతాయి. ఆరోగ్యం బాగున్నప్పుడే, జీవితం ఆనందంగా ఉంటుందన్న విషయాన్ని బిజీ లైఫ్‌లో పడి మనం మర్చిపోతున్నాం. డబ్బు, ఉద్యోగం, సౌకర్యాలు అన్నీ ఉన్నా? ఆరోగ్యం లేకపోతే వాటికి విలువ ఉండదు. ఇటీవలి కాలంలో మన ఆహారపు అలవాట్లు మారిపోయాయి. బయట ఆహారం, ప్రాసెస్డ్ ఫుడ్ వినియోగం పెరిగింది. దీంతో పాటు, శారీరక శ్రమ, ఫిజికల్ యాక్టివిటీ తగ్గిపోయింది. ఇది ఆందోళన కలిగించే విషయం. రోజూ కనీసం 30 నిమిషాలైనా వ్యాయామం చేయడం చాలా అవసరం. వాకింగ్, యోగా, గేమ్స్... ఏదైనా ఒకటి మన నిత్య జీవితంలో భాగం కావాలి. శరీరం కదిలితేనే ఆరోగ్యం బాగుంటుంది. శారీరక ఆరోగ్యం మాత్రమే కాదు.. మానసిక ప్రశాంతత కూడా అంతే ముఖ్యమైనది.ఈ పరిస్థితుల్లో, 'ఈట్ రైట్' అనే భావన చాలా కీలకం. మనము తినే ఆహారమే, మన ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది కాబట్టి, ఏం తినాలో, ఎక్కడ తినాలో ప్రజలు తెలుసుకోవాలి. వీలైనంత వరకూ ఇంట్లో వండిన ఆహార పదార్థాలనే తినడం మంచిది. ఆహారంతో పాటు ప్రతిరోజు వ్యాయామం చేయాలి, మనసుకు ప్రశాంతత కలిగించే జీవనశైలిని అలవరచుకోవాలి. ఆహార కల్తీ జరుగుతున్నట్టు మీ దృష్టికి వస్తే, వెంటనే పోలీసులకు లేదా ఫుడ్ సేఫ్టీ అధికారులకు లేదా ఆరోగ్యశాఖ అధికారులకు సమాచారం ఇవ్వండి. తక్షణమే కఠిన చర్యలు తీసుకునే బాధ్యత మాది.' అని మంత్రి ప్రజలకు సూచించారు.

# హామీలను అమలు చేసిన ఘనత మాది

(మొదటి పేజీ తరువాయి)




పూర్తయిన సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా పిప్పిరిలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పిప్పిరిలో మొదలుపెట్టి ఖమ్మం వరకు పాదయాత్ర చేసినట్లు గుర్తు చేసుకున్నారు. పీపుల్స్ మార్చ్‌లో ఇచ్చిన హామీల అమలుపై జీవోలు జారీ చేశాం. ఇవాళే రూ.1,238 కోట్లతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేశాం. ఒకే విడతలో రుణమాఫీ చేసి రూ.22,500 కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం. ప్రతి నియోజకవర్గంలో పేదల కోసం 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశాం. తొలి ఏడాదిలోనే మొత్తం 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాం. ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టాం. ఇన్ని పథకాలు, హామీలు ఎలా అమలు చేయగలుగు తున్నారని ఇతర రాష్ట్రాల నేతలు అడుగుతున్నారు. ఈ రాష్ట్రంలో పుట్టడం అదృష్టంగా ప్రజలు భావించే పరిస్థితులు ఉండాలని భావించాం. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి వర్తించేలా రూ.5 లక్షలతో ఇందిరమ్మ బీమా పథకం తీసుకొచ్చాం. రైతు కుటుంబాల నుంచి వచ్చిన మాకు పేదల కష్టాలు, అవసరాలు తెలుసు. ప్రజల సంక్షేమం తప్ప.. మాకెవరికీ వ్యక్తిగత ప్రయోజనాలు లేవని భట్టి విక్రమార్క అన్నారు.

# జాబిల్లి చెంతకు ఆర్టెమిస్2

**న్యూయార్క్ ,ఏప్రిల్ 06 :**అమెరికా అంతరిక్ష సంస్థ-నాసా చేపట్టిన ఆర్టెమిస్-2 యాత్ర కీలక దశలోకి చేరింది. ఈ మిషన్‌లో భాగంగా నలుగురు వ్యోమగాములు చంద్రుడి గురుత్వాకర్షణ పరిధిలోకి ప్రవేశించారు. వారిని తీసుకెళ్లిన ఒరాయన్ వ్యోమనౌక.. 4,06,773కి.మీ దూరం ప్రయాణించి అత్యంత సుదూర మానవ అంతరిక్ష యాత్రగా రికార్డు సృష్టించింది. 1970లో అపోలో 13 ప్రయాణించిన దూరం కంటే ఇది 2,500 కి.మీ అదనం కావడం గమనార్హం.ఈ క్రమంలోనే 'లూనార్ ఫ్లైబై' దశ చోటుచేసుకోనుంది. ఆ విన్యాసంతో ఒరాయన్.. చందమామను దాటి 6,400 కిలోమీటర్లు దూరం వెళుతుంది. ఈ క్రమంలో.. మనకు ఎప్పుడూ కనిపించని చంద్రుడి రెండో పార్శ్వాన్ని వ్యోమగాములు క్లిక్ మనిపిస్తారు. చంద్రుడి చుట్టూ ప్రయాణం పూర్తి చేశాక ఈ వ్యోమనౌక భూమి వైపు మళ్లుతుంది. ఈ నెల 10న పసిఫిక్ మహాసముద్రంలో ల్యాండింగ్ ఉండొచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు.

# తాత్కాలిక కాల్పుల విరమణకు 'నో'

**టెహ్రాన్,ఏప్రిల్ 06 :**పశ్చిమాసియాలో దాదాపు నలభై రోజులుగా కొనసాగుతున్న యుద్ధాన్ని తాత్కాలికంగా విరమించేందుకు ఇరాన్ సుముఖంగా లేదని ఓ సీనియర్ ఇరాన్ అధికారి తెలిపారు. కాల్పుల విరమణకు సంబంధించిన ముసాయిదా ప్రణాళిక ఇరాన్‌కు అందిందని ఆయన సోమవారం వెల్లడించారు. తాత్కాలిక కాల్పుల విరమణకు ప్రతిగా హోర్ముజ్‌ను తిరిగి తెరిచే ప్రశ్నే లేదని స్పష్టం చేశారు. శాశ్వతంగా కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకోవడానికి అమెరికా సంసిద్ధంగా లేదని ఇరాన్ భావిస్తోందని అన్నారు. కాగా రెండంచెల ముసాయిదా ప్రణాళికను పాకిస్తాన్ గత రాత్రి ఇరుపక్షాలకు అందజేసింది. ముందుగా తక్షణమే కాల్పుల విరమణను ప్రకటించి, ఆ తర్వాత సమగ్ర ఒపందాన్ని కుదుర్చుకోవాలని ఆ ముసాయిదా పేర్కొంది. మధ్యవర్తుల ద్వారా ఇటీవల తమకు అందిన కాల్పుల విరమణ ప్రతిపాదనలపై ఇరాన్ తన వైఖరిని తెలియజేసిందని, అల్టిమేటంలు, షరతులు, బెదిరింపులు ద్వారా చర్చలు జరగవని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘె స్పష్టం చేశారు. ఓ పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా చేపట్టాల్సిన చర్యలు కొన్ని ఉన్నాయని, వాటిని ఇప్పటికే మధ్యవర్తుల ద్వారా తెలియజేశామని అన్నారు. అయితే ఇవి మితిమీరి ఉన్నాయంటూ అమెరికా పంపిన 15పాయింట్ల ప్రణాళికను ఇరాన్ ఇప్పటికే తిరస్కరించిందని తెలిపారు. చట్టబద్ధమైన తమ డిమాండ్లను స్పష్టంగా వివరించడంలో ఇరాన్ వెనుకాడబోదని అన్నారు. ఆ విధంగా చేయడాన్ని రాజీ సంకేతంగా భాష్యం చెప్పరాదని అన్నారు. దానికన్నా తమ వైఖరులను నిర్వచించడంలో తమ విశ్వాసాన్ని వ్యక్తీకరించడంగా చూడాలని తెలిపారు. త్వరలో మా స్పందనలు తెలియపరుస్తాం, వివరాలు వెల్లడిస్తామని ఆయన ప్రకటించారు. కాల్పుల విర మణ ప్రణాళికపై ఇరాన్ జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన పైవిధంగా చెప్పారు. కాగా అమెరికా నుంచి ఎలాంటి స్పందన వెలువడలేదు.పాకిస్తాన్‌విదేశాంగకార్యాలయ ప్రతినిధితాహిర్ అంద్రబి వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

# రాష్ట్రపతి వద్దకు అమరావతి బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

చట్ట సవరణ బిల్లు-2026.. సోమవారం రాష్ట్రపతి భవన్‌కు చేరుకుంది. లోక్ సభ సచివాలయం ఈ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపింది. పరిశీలన, న్యాయ నిపుణులతో సంప్రదింపుల అనంతరం రాష్ట్రపతి ఆమోదం తెలపనున్నారు. రాష్ట్రపతి ఆమోదం అనంతరం ఇది చట్టరూపం దాల్చనుంది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట సవరణ 2026 బిల్లుకు పార్లమెంట్ ఇటీవల ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. సుమారు ఐదు గంటల పాటు లోక్‌సభ, రాజ్యసభల్లో బిల్లుపై చర్చలు జరిగాయి. ఎలాంటి సవరణలు లేకుండానే బిల్లుకు ఉభయ సభలు ఆమోదం తెలిపాయి. ఉభయ సభల ఆమోదం తర్వాత లోక్‌సభ సచివాలయం ఈ బిల్లును రాష్ట్రపతి వద్దకు పంపింది. ఇవాళ రాష్ట్రపతి ఆమోద ముద్ర వేసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం ఈ బిల్లు రాష్ట్రపతి పరిశీలనలో ఉంది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం న్యాయనిపుణులతో సంప్రదింపులు జరిపిన అనంతరం రాష్ట్రపతి సంతకం చేయనున్నారు. రాష్ట్రపతి ఆమోదం తర్వాత హిందీ, ఆంగ్ల భాషల్లో గెజిట్ నోటిఫికేషన్ వెలువడనుంది.

# ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి

(మొదటి పేజీ తరువాయి)

ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దేశం పట్ల ప్రేమ, దేశ ప్రజల పట్ల అంకితభావం అనే సిద్ధాంతాలే ఆలంబనగా బీజేపీ ముందుకు వెళ్తోందన్నారు. మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్‌కే అద్వానీ లాంటి మహనీయుల సంకల్పం.. ప్రధాని మోదీ అచంచల విశ్వాసంతో కూడిన పోరాటంతో నేడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ కీర్తిని ఆర్జించిందని వెల్లడించారు. బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ క్లిష్ట పరిస్థితుల్లో కూడా సమర్థవంతమైన విధానాలు అమలు చేస్తూ దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిందన్నారు. భారతీయ జనతా పార్టీ వికసిత్ సంకల్పం దేశాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

# ఉమ్మడి పౌరస్మృతి, జమిలి ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

అడుగులు పడుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దీనిపై చర్చోపచర్చలు జరుగుతున్నాయని, సానుకూల పురోగతి కూడా కనిపిస్తోందని పేర్కొన్నారు. భాజపా 47 వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన వర్చువల్‌గా పాల్గొని మాట్లాడారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ల అంశాన్ని 1994లోనే భారతీయ జనతా పార్టీ లేవనెత్తిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి కట్టుబడి ఉందని తెలిపారు. 2029లో జరిగే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు జరిగే ఎన్నికల్లో ఈ రిజర్వేషన్లు అమలు అయ్యేలా చూస్తామని మోదీ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ హయాంలో ఎమర్జెన్సీ, ప్రతిపక్షాలపై దాడులు వంటి ఎన్నో అణచివేతలను భాజపా కార్యకర్తలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు.

# తమిళనాడులో తండ్రీ కొడుకుల లాకప్‌డెత్ కేసు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన కుమారుడు బెనిక్స్‌ను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కస్టడీలో ఉన్న వారిని తీవ్రంగా హింసించడంతో ఇద్దరూ చనిపోయారు. ఈ ఘటనకు పాల్పడిన తొమ్మిది మంది పోలీసులపై ఉన్నతాధి కారులు కేసు నమోదు చేశారు. ఈ కేసుపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించింది. కొవిడ్ కారణంగా 2020లో దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ విధించిన విషయం తెలిసిందే. అదే ఏడాది జూన్ 19న లాక్‌డౌన్ సమయంలో అనుమతించిన దానికంటే ఎక్కువ సేపు మొబైల్ షాప్ తెరిచి ఉంచినందుకు స్థానిక వ్యాపారి జయరాజ్, అతడి కుమారుడు బెనిక్స్‌లను పోలీసులు అరెస్టు చేశారు. వారిద్దరినీ సత్తాన్‌కులం పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి.. ఆ తర్వాత జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. జూన్ 23న కొన్ని గంటల వ్యవధిలో ఇద్దరూ మరణించారు. పోలీసులు రాత్రంతా వారిని తీవ్రంగా కొట్టి హింసించడం వల్లే వారు చనిపోయారని కుటుంబసభ్యులు ఆరోపించారు. దీంతో ఆ సమయంలో డ్యూటీలో పోలీసులను సీబీఐ అధికారులు అరెస్టు చేసి, దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో తండ్రీ కుమారులపై పోలీసులు మోపిన అభియోగాలు కూడా అబద్ధమని తేలింది. ఈ కేసులో ఒక మహిళా కానిస్టేబుల్ ఇచ్చిన వాంగ్మూలం కీలకంగా మారింది. తండ్రీకొడుకులపై రాత్రంతా దాడి జరిగిందని.. స్టేషన్‌లోని బల్లలు, లాఠీలపై రక్తపు మరకలు ఉన్నాయని ఆమె వెల్లడించింది. ఈ విషయం బయటకు రాకుండా ఉండేందుకు సీసీటీవీ రికార్డింగ్‌లు ప్రతిరోజూ ఆటోమేటిక్‌గా డిలీట్ అయ్యేలా పోలీసులు సెట్ చేసినట్లు అధికారులు గుర్తించారు. పోలీసులు పెట్టిన హింస వల్లే తండ్రీకుమారులు మరణించినట్లు ధ్రువీకరించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



చౌటుప్పల్ , ఏప్రిల్ 06,(వార్త పత్రిక);చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం క్యాంప్ ఆఫీస్‌లో మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్ హాజరయ్యారు.ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా చూస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొసనం రాకేష్ రెడ్డి, పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, ఉమామహేశ్వరి సాయిలు, బద్రి గాలయ్య, మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా అధ్యక్షుడు పాశం సంజయ్ బాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చింతల సాయిలు, మాజీ ఎంపిటిసి కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,ఓబిసి అధ్యక్షులు ఆవుల యేసు, ఉడుగు రమేష్,కళ్లెం దయాకర్ రెడ్డి,బండమీద వెంకటేష్ రావుల స్వామి, ఉదరి నరసింహ,దొనకొండ కృష్ణ,మదన్,గోపాల్, యూసఫ్, కొండూరు ధర్మేందర్ గౌడ్, పర్న శివారెడ్డి, వీరమల్ల సత్తయ్య,సుర్కంటి చిన్న వెంకటరెడ్డి,ఊదరి యాదయ్య, మారుపాక ప్రభాకర్ గౌడ్,సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చౌటుప్పల్, ఏప్రిల్ 06,(వార్త పత్రిక);భారతీయ జనతా పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షులు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యాలయంలో 46వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా భారతీయ జనతా పార్టీ పతాకం మున్సిపల్ కార్యాలయంలో ఎగరవేయడం జరిగింది. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ పార్టీ స్థాపించి 46 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆ యొక్క మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల బిక్షం గౌడ్,జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య,సీనియర్ నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి,మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, దిండు భాస్కర్,2వ వార్డ్ కౌన్సిలర్ పోలపల్లి లక్ష్మీ ముత్తయ్య,6వ కౌన్సిలర్ ఆలే శ్రీలత చిరంజీవి,18వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి బుడ్డ సురేష్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి,కాసుల వెంకటేశం గౌడ్,ఉడుగు వెంకటేశం గౌడ్,కడారి ఐలయ్య యాదవ్,గోషిక పురుషోత్తం,వరగంటి భాను, ప్రకాష్,వంగాల రాము, గుండెబోయిన వేణు,బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్, ఇటికాల దామోదర్ రెడ్డి, మార్గం స్వామి,కాసోజు కనకాచారి,గోషిక ధనుంజయ, గోశిక భావనఋషి,
కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## భవన నిర్మాణ కార్మికులకు క్లైమ్ బకాయిలు చెల్లించాలి

**– సిఐటియు పత్తికొండ మండల ప్రధాన కార్యదర్శి ఎం. రవిచంద్ర**




పత్తికొండ ఏప్రిల్ 6(వార్త పత్రిక):-భవన నిర్మాణ కార్మికులకు 2020 సెప్టెంబర్ 7వ తేదీ నుండి క్లైమ్ చేసుకున్న వారందరికీ బకాయిలు చెల్లించాలని సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని సోమవారం పత్తికొండ పట్టణంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తాసిల్దార్ హుస్సేన్ సాహెబ్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమానికి భవన నిర్మాణ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి రాజు, అధ్యక్షతన వహించగా సిఐటియు పత్తికొండ మండల ప్రధాన కార్యదర్శి ఎం. రవిచంద్ర, మాట్లాడుతూ బిల్డింగ్ వర్కర్స్ కు వెల్ఫేర్ ద్వారా 2020 సెప్టెంబర్ 7 నుండి క్లెయిమ్ చేసుకున్న వారందరికీ బకాయిలు చెల్లించాలని కార్మికులకు సంక్షేమ పథకాలన్నీ యధావిధిగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. వెల్ఫేర్ సంక్షేమ బోర్డు లో వేల కోట్లు ఉన్నా పాలకులు మాత్రం కార్మికులను పట్టించుకోవడంలేదని పోరుగు రాష్ట్రాల్లో ప్రమాద మరణానికి 10 లక్షల రూపాయలను ఇస్తున్నారని మన రాష్ట్రంలో పాలకులు కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా ఉన్న నిధులను కూడా బుట్ట దాఖలు చేసే పరిస్థితి కనపడుతుందని ఆయన
ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఫ్రూటీనింగ్ కమిటీని ఏర్పాటు చేసి అందులో సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులను చేర్చేలా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు డి గోపాల్, భవన నిర్మాణ కార్మికులు రాజు కాశి, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు



వార్తాపత్రిక గండిపేట్: బండ్లగూడ జాగిర్ భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదర్షాకోట 123వ డివిజన్ పరిధిలోని బూత్ నంబర్ 136లో బూత్ ప్రెసిడెంట్ బండ రమేష్ , దేవేందర్ యాదవ్ అధ్యర్యంలో పీరాంచేరు లో బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బీజేఎంసీ బీజేపీ అధ్యక్షులు కొండె మహేష్ యాదవ్ వైస్ ప్రెసిడెంట్ బండ నరేష్ యాదవ్, భగవంత్ రెడ్డి, ముకేశ్, శివ, దీపక్ యాదవ్, మనోజ్ యాదవ్ తదితర నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల మధ్యే నిజమైన నాయకత్వం పత్తికొండలో బీజేపీకి బలం చేకూరుస్తున్న తుగ్గలి నవీన్ రెడ్డి





తుగ్గలి ఏప్రిల్ 6 (వార్త పత్రిక): ప్రజలతో మమేకమై, గ్రామస్థాయి సమస్యలపై స్పందిస్తూ ముందుకు సాగుతున్న నాయకుడిగా తుగ్గలి నవీన్ రెడ్డి పత్తికొండ నియోజకవర్గంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. పార్టీని బలోపేతం చేయడమే కాకుండా, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే నాయకుడిగా ఆయన ఎదుగుతున్నారని బీజేపీ శ్రేణులు పేర్కొంటున్నాయి.తాజాగా తుగ్గలి మండల కేంద్రంలో నిర్వహించిన "మన ఊరు -- మన జెండా" కార్యక్రమం ఆయన ప్రజా మద్దతుకు నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమాన్ని తుగ్గలి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా నిర్వహించగా, నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి స్టేట్ సెల్స్ కన్వీనర్ చిరంజీవి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, నవీన్ రెడ్డి చేస్తున్న కృషిని అభినందించారు. కార్యక్రమంలో బీజేపీ జెండా ఆవిష్కరణ ఘనంగా జరగగా, ప్రజల్లో పార్టీపై పెరుగుతున్న విశ్వాసం స్పష్టమైంది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పత్తికొండ నియోజకవర్గంలో బీజేపీకి ప్రజా స్థాయిలో బలమైన పునాది వేస్తున్న నాయకుడిగా తుగ్గలి నవీన్ రెడ్డి నిలుస్తున్నారని తెలిపారు. గ్రామాల నుంచి నియోజకవర్గ స్థాయి వరకు ఆయన ఏర్పరుస్తున్న నెట్‌వర్క్ పార్టీకి కొత్త బలం తీసుకొస్తోందన్నారు.చిరంజీవి రెడ్డి మాట్లాడుతూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని, అదే స్ఫూర్తితో స్థానిక స్థాయిలో కూడా పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఇదే సమయంలో, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకుడిగా నవీన్ రెడ్డి గుర్తింపు పొందుతున్నారని, భవిష్యత్తులో ఆయన నాయకత్వంలో పత్తికొండలో బీజేపీ మరింత బలపడుతుందని పార్టీ శ్రేణులు విశ్వాసం వ్యక్తం చేశాయి.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా వైస్ ప్రెసిడెంట్ రంగన్న, తుగ్గలి మండల అధ్యక్షుడు లక్ష్మన్న, పత్తికొండ మండల అధ్యక్షుడు నరేష్, మద్దికేర మండల అధ్యక్షుడు శంకర్ బాబు, రాంపల్లి రంగయ్య, రాంపల్లి సురేంద్ర, లక్ష్మణ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల అక్రమాలపై ఆందోళన..

**– అక్రమార్కులపై వెంటనే చర్యలు తీసుకోవాలి: ఆకుల సతీష్**

వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6: జిల్లాలో ప్రభుత్వ భూములు భారీ స్థాయిలో అన్యాక్రాంతం అవుతున్నాయని, వాటిని కాపాడేందుకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు సమర్పించారు.
నిజాంపేట్‌లో 14 ఎకరాల భూమి వివాదం నిజాంపేట్ పరిధిలోని సర్వే నంబర్లు 233/22, 24, 25, 26, 27లో 1964--65 సంవత్సరాల్లో సుమారు 14 ఎకరాల లావణ్య పట్టా భూమిని కొంతమంది రైతులకు వ్యవసాయం కోసం కేటాయించినట్లు తెలిపారు. అయితే, సంబంధిత అధికారుల అనుమతి (ఎన్‌వోసీ) లేకుండానే ఈ భూమిని 2008లో అక్రమంగా వెంచర్‌గా మార్చి ప్లాట్లుగా విక్రయించారని ఆరోపించారు.ఈ అక్రమాలపై అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ 2010లో భూమి బదిలీలను, ప్లాట్ల రూపకల్పనను రద్దు చేసినట్లు తెలిపారు. అనంతరం అమృతరావు హైకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటిషన్ నంబర్ 34867/2011, రిట్ పిటిషన్ మిస్సలేనియస్ పిటిషన్ నంబర్ 3586/2014, రిట్ అప్పీల్ నంబర్ 191822/2014 కేసుల్లో అధికారులు సముచితంగా



ప్రతివాదం దాఖలు చేయకపోవడంతో అనుకూల తీర్పు రాలేదని పేర్కొన్నారు.ప్రస్తుతం కొందరు వ్యక్తులు గత ఐదు రోజులుగా ఈ భూమిని ఆక్రమించి చదును చేసి నిర్మాణ పనులు ప్రారంభించారన్నారు.ప్రగతి నగర్‌లో మరో అక్రమంప్రగతి నగర్ పరిధిలోని సర్వే నంబర్ 186లో సుమారు 15 గుంటల ప్రభుత్వ భూమిని సర్వే నంబర్ 182గా చూపిస్తూ అక్రమంగా ప్లాట్లుగా నమోదు చేసినట్లు ఆరోపించారు. అనంతరం ఈ భూమిని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కార్యదర్శి బి.వి. రాఘవులకు గిఫ్ట్ డీడ్ ద్వారా బదిలీ చేసినట్లు పేర్కొన్నారు. అంతేకాక, అదే భూమిపై నిర్మాణ అనుమతులు కూడా పొందినట్లు తెలిపారు. ఈ విషయమై ఫిర్యాదులు ఉన్నప్పటికీ అధికారులు కేవలం సర్వే నిర్వహించి అది ప్రభుత్వ భూమేనని నిర్ధారించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు.నిజాంపేట్‌లోని 14 ఎకరాల ప్రభుత్వ భూమిపై జరుగుతున్న ఆక్రమణలను వెంటనే నిలిపివేయాలి.హైకోర్టులో తక్షణమే అప్పీల్ పిటిషన్ దాఖలు చేయాలి.భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని ప్రజాప్రయోజనాల కోసం వినియోగించాలి. (మినీ స్టేడియం, ఆసుపత్రి, జూనియర్ కళాశాల)ప్రగతి నగర్ సర్వే నంబర్ 186లోని భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలి.హెచ్‌ఎండీఏ ఇచ్చిన అక్రమ నిర్మాణ అనుమతులను రద్దు చేసిబాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తి కనుక వాటిని రక్షించడం ప్రభుత్వ బాధ్యత అని ఆకుల సతీష్ పేర్కొన్నారు. ఈ అంశాలపై జిల్లా కలెక్టర్ తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పాండు, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేటలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా

వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6: భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజాంపేట సర్కిల్‌లోని హనుమాన్ ఆలయం పరిధిలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిజాంపేట బీజేపీ అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ, డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వేసిన పునాదులపై, పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ్ ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాదం సిద్ధాంతంతో బీజేపీ తన ప్రస్థానాన్ని ప్రారంభించిందన్నారు. ప్రారంభంలో లోకసభలో రెండు స్థానాలతో మొదలైన పార్టీ, ప్రస్తుతం దేశంలోనే అతిపెద్ద రాజకీయ శక్తిగా ఎదిగిందని పేర్కొన్నారు.1975లో విధించిన అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) అనంతరం 1980 ఏప్రిల్ 6న అటల్ బిహారీ వాజపేయి, లాల్‌కృష్ణ అద్వానీ నాయకత్వంలో బీజేపీగా రూపాంతరం చెందిందని గుర్తుచేశారు.
నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ అభివృద్ధి, అంతర్జాతీయ స్థాయిలో భారత ప్రతిష్ఠ పెరిగిందని తెలిపారు.బీజేపీ అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, మత, కుల భేదాలు లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించే పార్టీ అని అన్నారు. 'నేషన్ ఫస్ట్' అనే సిద్ధాంతంతో ప్రజలకు సేవ చేయడం బీజేపీ లక్ష్యమని అన్నారు.
ఈ కార్యక్రమంలో దాసి నాగరాజు, సచిన్, సుమన్ రావు, రచ్చ




చక్రధర్, ఎన్‌ఆర్‌కే ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, సతీష్ కృష్ణ, కౌశిక్ నాయుడు, పాండు, అప్పారావు, కూన ప్రసాద్, ఈశ్వరరావు, శ్రీకాంత్, సత్యనారాయణ తదితరులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక కృషి చేస్తా సర్పంచ్. ఆర్. నర్సిములు



వార్త పత్రిక / ఉట్కూర్ మండలం :ఉట్కూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో ఈరోజు మెగా హెల్త్ క్యాంపు ప్రారంభించడం జరిగింది.గ్రామ సర్పంచ్ ఆర్. నర్సిములు ప్రారంభించి, మాట్లాడుతూ గ్రామంలోని గ్రామస్థులు అందరూ ఈ హెల్త్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గ్రామ ప్రజల కోసం ఇలాంటి క్యాంప్ లను మును ముందు ఇంకా ఏర్పాటు చేస్తామని చేస్తామని చెప్పారు.
మనషికి ఆరోగ్యం ముఖ్యం ఆరోగ్యాంగా ఉంటేనే మనిషి ఏదైనా చేయగలరు.అని చెప్పారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి,ఉప సర్పంచ్, వార్డు
మెంబర్లు, గ్రామస్థులు
పాల్గొన్నారు.



# ఉపాధి పనులు తనిఖీ అబ్బాయి పాలెం లో పరిశీలన డి ఆర్ డి ఓ పి డి జి మధుసూదన్ రాజ్..





వార్త ప్రతిక :-మరిపెడ :మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం డి ఆర్ డి ఓ పి డి జి మధుసూదన్ రాజ్ నేతృత్వంలో రాష్ట్ర కమిషనర్ కార్యాలయ అధికారులు ఎస్ పి ఎం జి పావుల సుందర్ రాజ్, ఎస్ పి ఓ జి రఘువీర్, తో కలిసి ఆయన పనులను పరిశీలించారు. అబ్బాయిపాలెం గ్రామంలో జరుగుతున్న పనుల వద్దకు వెళ్లి వివిజిరాంజీ పథకంలో నూతనంగా వచ్చిన ఎన్ ఎంఎం ఎస్ (నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం) ద్వారా రెండు సార్లు ఫోటో స్కానింగ్ ద్వారా కూలీలు ఉపాధి ఉద్యోగులకు ఎదురవుతున్న ఇబ్బందుల పై అధికారులు అధ్యయనం చేశారు. పని వద్దకు వెళ్లి కూలీలతో మాట్లాడి వారి నుండి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. సందర్భంగా ఉపాధి పథకాన్ని పేరు మార్చడం ఇందులో సిస్టం చేంజ్ చేయటం పై అధికారులకు కూలీలు అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. ఈ పని వద్ద కనీస సౌకర్యాలు ప్రభుత్వం కల్పించడం లేదని, మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అయినా దాని నుండి కేంద్ర ప్రభుత్వం తప్పు కుంటుందని మెట్లు.అధికారులకుమొరపెట్టుకున్నారు. కనురెప్పల ద్వారా ఫోటోస్ స్కానింగ్ రాక అనేకమంది .కూలీలుసతమవుతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . చేసిన పనికి డబ్బులు వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి వేణుగోపాల్ రెడ్డి, అబ్బాయి పాలెం గ్రామ సర్పంచ్ బోడ సోమన్న, ఏ పీ ఓ భీమ్లా నాయక్, ఈసీ నెహ్రూ, టెక్నికల్ అసిస్టెంట్లు సంతోష్, రమేష్, రాజేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, గ్రామ కారోబార్ అలవాల యాదగిరి, ఉపాధి కూలీలు తదితరులు.పాల్గొన్నారు

## కార్మిక హక్కుల ఉద్యమాల నేత బిటి రణదీవే స్ఫూర్తితో ఉద్యమించాలి

**- సిఐటియు మండల కార్యదర్శి దుండి వీరన్న**




వార్త ప్రతిక :-మరిపెడ :సోమవారం సిఐటియు మరిపెడ మండల కమిటీఆధ్వర్యంలో కామ్రేడ్ బీటీ రణదీవే 36వ వర్ధంతి కార్యక్రమం స్థానిక కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో సిఐటియు ఆధ్వర్యంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కొండ ఉప్పలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి దుండి వీరన్న కామ్రేడ్ బీటీ రణదీవే చిత్రపటానికి పూలమాల వేసి రెడ్ సెల్యూట్ చేశారు తర్వాత మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్రం తర్వాత కార్మికుల హక్కుల సాధన కోసం హక్కుల కోసం కార్మికులను ఒక తాటిపై తీసుకువచ్చిన మహానేత బీటీ రణదీవే అన్నారు. సిఐటియు కార్మిక సంఘం ఏర్పాటు లో ప్రధాన భూమిక పోషించిన నాయకుడు అన్నారు. సిఐటియు జాతీయ అధ్యక్షుడిగా పనిచేసి సమాజంలో దోపిడీ వ్యవస్థకు వివక్షతకు పోరాడిన మహా నాయకుడు అన్నారు. బొంబాయి టెక్స్టైల్స్ కార్మికుల సమ్మె. ఇండియన్ తిరుగుబాటు సమ్మె. రైల్వే కార్మికుల పోరాటం. తెలంగాణ సాయుధ పోరాటం లో కార్మిక సంఘ నాయకునిగా మద్దతులో ముఖ్య పాత్ర పోషించి పెట్టుబడిదారీ వ్యవస్థ దోపిడి వ్యవస్థ నుండి శ్రామిక వర్గాన్ని విముక్తి చేయాలని పెట్టుబడిదారి సమాజానికి వ్యతిరేకంగా కార్మికులతో కార్మిక సంఘాలు ఏర్పాటు చేసినా ఘనుడు అన్నారు. ఆయన స్ఫూర్తితో కార్మిక పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మరి పెడ మండల నాయకులు సురబోయిన బిక్షం కొండ వెంకన్న బ ఒడ వీరస్వామి జనక సైదులు బానోత్ వాసు తప్పెట్ల ముత్తి లి ఒగం భాష్పాంగు హుస్సేన్
సుంకర వెంక తదితరులు పాల్గొన్నారు

# మరిపెడలో హెల్త్ వీక్‌లో భాగంగా ఫుడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం



వార్త ప్రతిక :-మరిపెడ :ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ సందర్భంగా మరిపెడ పురపాలిక ఆడిటోరియంలో సోమవారం ఫుడ్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హోటల్ యజమానులు, ఆహార వ్యాపారులు పాల్గొన్నారు. వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి మాట్లాడుతూ ఆహార పదార్థాల తయారీలో పరిశుభ్రత పాటించడం, నాణ్యమైన పదార్థాలు వినియోగించడం అత్యంత అవసరమని సూచించారు. కల్తీ ఆహారం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై వివరించి, ఫుడ్ సేఫ్టీ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని కోరారు.ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించడం ప్రతి వ్యాపారుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుకుందాం

**- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**- మూడు గ్రామాల్లో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
**- ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు - లబ్ధిదారులకు బట్టల పంపిణీ**
**- వీర్లపల్లి శంకర్ తోనే అభివృద్ధి సాధ్యం: సర్పంచ్ చందునాయక్**





వార్త పత్రిక షాద్ నగర్ ఏప్రిల్ 06: నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, రాజకీయాలకు అతీతంగా అందరం కలిసిమెలిసి గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపు నిచ్చారు. సోమవారం ఆయన మండల పరిధిలోని భీమారం, ఉప్పరిగడ్డ, చించొడ్ గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా సుమారు కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టిలిగ్రామాల్లో పర్యటి ంచిన ఎమ్మెల్యే, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పలు కీలక పనులను ప్రారంభించారు. భీమారం, ఉప్పరిగడ్డ, గ్రామాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అదేవిధంగా చించొడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. అంతకుముందు చించొడ్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అదనపు గదుల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాణ్య తతో కూడిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. లిసొంతింటి లబ్ధిదారుల ఇంట సంబరాలు భీమారం, చించోడు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులు ఈరోజు సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, వారికి నూతన వస్త్రాలను బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు. పేద వాడి సొంతింటి కల నెరవేరుతుంటే చూడటం ఎంతో సంతో షంగా ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఉప్పరిగడ్డలో జనసంద్రం – సర్పంచ్ ప్రశంసలు ఉప్పరిగడ్డ గ్రామంలో సర్పంచ్ చందునాయక్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభను నిర్వ హించారు. ఈ సభకు అయ్యవారిపల్లి, మక్త, జయరాం తండా గ్రామాల నుండి ప్రజలు, మహిళలు, యువకులు పార్టీ కార్య కర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సర్పంచ్ చందునాయక్ మాట్లాడుతూ.. "వీర్లపల్లి శంకర్ అన్న నాయకత్వంలో నియో జకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో ఆయన చూపిస్తున్న చొరవ అభి నందనీయమన్నారు. ఆయనతోనే మన గ్రామాల అభివృద్ధి సాధ్యం" అని స్పష్టం చేశారు. ముఖ్యంగా తమ గ్రామానికి ఎమ్మె ల్యే 30 లక్షల సిసి రోడ్ల నిర్మాణాల పనులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి మరో 20 లక్షల రూపాయల నిధులు కేటాయించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా గ్రామంలో 18 ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని, మరో 20 ఇల్లు మంజూరు చేయడానికి ఎమ్మెల్యే హామీ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని, తద్వారా పేద ప్రజల ఆకాంక్ష నెరవేరు తుందన్నారు. ఇలాంటి ఎమ్మెల్యే మన నియోజకవర్గానికి ఉండడం అభినందనీయమన్నారు.ఈ పర్యటనలో ఫరక్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, అయ్యవారిపల్లి గోపాల్ నాయక్, చించోడు సర్పంచ్ శ్రీనివాస్, చౌలపల్లి సర్పంచ్ జంగయ్య, ఉప్పరిగడ్డ డిప్యూటీ సర్పంచ్ శ్రీలత తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల వైస్ ప్రెసిడెంట్ గజేంద్ర నా యక్, బి తిరుపతయ్య, భోజ్యా నాయక్, ప్రజాప్రతినిధులు, మం డల స్థాయి అధికారులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు



వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6:మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హరివర్ధన్ రెడ్డి ని శాలువాతో సత్కరించి, ఆయనకు దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం కలగాలని, రాజకీయ జీవితంలో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, ప్రజాసేవకు ఆయన చేసిన సేవలు విశేషమని కొలను హన్మంత్ రెడ్డి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కిస్మత్పూర్ బస్తీ దవాఖానలో" డాక్టర్లు లేక రోగుల ఇక్కట్లు..



వార్తా పత్రిక గండిపేట్:బండ్లగూడ జాగిర్ గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కిస్మత్పూర్ డివిజన్లో బస్తి దవాఖాన లో గత రెండు నెలలుగా హెల్త్ ఆఫీసర్ లేకపోవడం వాళ్లు కిస్మత్పూర్ ప్రజలు ఆరోగ్య సమస్యలతో వస్తే ఇక్కడ చూసేవారు లేక ప్రజలు ఆర్థికశీగా లేనివారు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లలేక నిత్యం బస్తీ దవాఖాన చుట్టూ ఎండ లో కూడా పలు మార్లు రావడం జరుగుతుంది, ఎప్పుడు చూసినా డాక్టర్లు లీవ్ లో ఉన్నారని చెప్పడంతో రోగులకు చాలా ఇబ్బందులు పడుతున్నారు"బీద ప్రజలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత హెల్త్ ఆఫీసర్ ను వెంబడే కిస్మత్పూర్ బస్తీ దవఖానకు విధులకు పంపిస్తారని గ్రామ ప్రజలు ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల్లో, హెల్త్ ఆఫీసర్ని, బస్తి దవాఖానకు కేటాయించని ఎడల బిఆర్ఎస్ పార్టీ పక్షాన ధర్నా నిర్వహించాల్సి వస్తుందని మన్నె నవీన్ ముదిరాజ్ హెచ్చరించారు.

## చౌటుప్పల్ లో రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



చౌటుప్పల్, ఏప్రిల్ 06,(వార్త పత్రిక);చౌటుప్పల్ మున్సిపాలిటీలో రోడ్డు పనులు నత్తనడకన నడుస్తుండడం వల్ల చౌటుప్పల్ వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. సోమవారం మున్సిపాలిటీలోని రోడ్డు పై ఓవర్ పనులను స్థానిక సిపిఐ నాయకులతో కలిసి బస్టాండ్ ముందు పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులతో ఫోన్లో మాట్లాడి పనులు త్వరగా అయ్యేవిధంగా చూడాలని కోరారు. రోడ్డు పనులు జాప్యం కావడం వల్ల ప్రయాణికులు ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అదే విధంగా మున్సిపాలిటీలోని వ్యాపారస్తులు ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలి పారు ఈ రోడ్డు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పూర్తిచేసే విధంగా మా ట్లాడుతానన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి,చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడత రామలింగం,కొండూరు వెం కటేష్, టంగుటూరి రాములు,బద్దుల సుధాకర్, దాసరి మనోహర్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో,,,రావుల శేషగిరి



వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6:భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ సహ కన్వీనర్, గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ నిర్వహించి, వ్యవస్థాపక నాయకులను స్మరించారు. అనంతరం రావుల శేషగిరి, అంత్యోదయ సిద్ధాంతంతో సామాన్యుల సంక్షేమమే లక్ష్యంగా బీజేపీ పని చేస్తోందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని పునరుద్ఘాటించారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిజాంపేట సర్కిల్‌లో అక్రమ షెడ్లు తొలగించాలని సిపిఐ డిమాండ్




వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6:నిజాంపేట సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్, నిజాంపేట, బాచుపల్లి ప్రాంతాల్లో ఏర్పడుతున్న అక్రమ షెడ్లను వెంటనే తొలగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిపిఐ ఆధ్వర్యంలో ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు సమర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ, మున్సిపల్ చట్టాలకు విరుద్ధంగా అనేక చోట్ల అక్రమంగా షెడ్లు నిర్మిస్తున్నప్పటికీ, పలుమార్లు ఫిర్యాదులు చేసినా నిజాంపేట సర్కిల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది స్పందించడం లేదని విమర్శించారు.అక్రమ నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకుని షెడ్లను తొలగించాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పొన్నకంటి దస్తగిరి, టి. రత్న, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారత జనతా పార్టీ 46వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు పాల్గొన్న మణికొండ బిజెపి పార్టీ అధ్యక్షు బి. రవి కాంత్ రెడ్డి



**వార్తాపత్రిక గండిపేట్:** మణికొండ డివిజన్లో ని భారతీయ జనతా పార్టీ 46 వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం మణికొండ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బి రవికాంత్ రెడ్డి పార్టీ జెండాను ఎగరవేయడం జరిగింది. తదనంతరం కార్యకర్తలందరూ స్వీట్లు మిఠాయిలు తినిపించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి అంజన్ కుమార్ గౌడ్. రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు. మాజీ వైస్ చైర్మన్ కొండకర్ల నరేందర్ రెడ్డి. రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు సిహెచ్ ఇందిరా. మహిళా మోర్చా అధ్యక్షురాలు అప్పల అనిత. మాజీ కౌన్సిలర్ వందన నాగేష్ శ్వేతా రవికాంత్ రెడ్డి . రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ చిలుకూరి బీరప్ప. మాజీ కో ఆప్షన్ మెంబర్ జొన్నాడ సిద్ధప్ప. ప్రధాన కార్యదర్శి జి వినోద్. ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బీ శివ కుమార్ . ఈ నర్సింగ్ రావు. పక్కనాటి సత్యనారాయణ ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు. వై యాదయ్య డి రాజేష్ కాశీనాథ్ ఎన్ గణేష్ సతీష్ కుమార్ సార్ బాల భారతి మధువోర్స్. రమణ భీమ్ రెడ్డి. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం




**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పుప్పాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారీ ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్ నేతృత్వంలో, మల్లారెడ్డి నర్సింగ్ ఇన్స్టిట్యూషన్స్ సౌజన్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద, జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ హాజరుకానున్నారు.ఏప్రిల్ 7న ఉదయం 10 గంటలకు షాపూర్ నగర్లోని సంజయ్ గాంధీ నగర్, మారుతి మెడికల్ హాల్ ఎక్స్ రోడ్స్ వద్ద ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శిబిరంలో మల్లారెడ్డి నర్సింగ్ విద్యార్థులు డెంగ్యూ వ్యాధిపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించనుండగా, నిపుణులైన వైద్యులు ఉచిత వైద్య పరీక్షలు చేయనున్నారని అన్నారు.


డివిజన్ ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని నిర్వాహకులు కోరారు.

## ముత్యాలంపాడు జెడ్పీ హైస్కూల్లో జుమ్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శానిటరీ ప్యాడ్ల పంపిణీ




**వార్తాపత్రిక:టేకులపల్లి,ఏప్రిల్ 6 :** మండల పరిధిలోని ముత్యాలంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జుమ్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్ల పంపిణీ మరియు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కమల మాట్లాడుతూ,టేకులపల్లి మండలంలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలలను (బోడు ,బేతంపూడి,సులానగర్,మరియు ముత్యాలంపాడు)ఎంపిక చేసి,అక్కడ 6 నుండి 10వ తరగతి వరకు చదువుతున్న బాలికలకు శానిటరీ ప్యాడ్లను అందజేస్తున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా ముత్యాలంపాడు పాఠశాలలోని 35 మంది విద్యార్థినులకు ఒక్కొక్కరికి మూడు చొప్పున ప్యాడ్లను పంపిణీ చేశారు.అనంతరం విద్యార్థిను ఉద్దేశించి కమల మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంత బా లికలు చదువుతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచిం చారు. మెన్స్ట్రువల్ హైజీన్(ఋతుక్రమ పరిశుభ్రత) ప్రాముఖ్యతను వివరిస్తూ,శానిటరీ ప్యాడ్ల వాడకం వల్ల ఆరోగ్య సమస్యలను ఎలా అధిగమించవచ్చో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దారావత్ రామచంద్ర సింగ్,ఉపాధ్యాయులు లాలు,మరియు పాఠశాల సిబ్బంది పాల్గొని జుమ్మీ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు.

## ఆడబిడ్డ పెళ్లికి'మేనమామ కట్నం' అందజేసిన మొక్కంపాడు సర్పంచ్ బానోత్ సురేష్



**వార్తాపత్రిక:టేకులపల్లి,ఏప్రిల్ 6 :** మొక్కంపాడు గ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని, ప్రజల సంక్షేమమే తన ధ్యేయమని సర్పంచ్ బానోత్ సురేష్ పునరుద్ఘాటించారు. సోమవారం గ్రామంలో జరిగిన ఒక వివాహ వేడుకలో ఆయన పాల్గొని తన వినూత్న హామీని అమలు చేశారు.టేకులపల్లి మండలం మొక్కంపాడు గ్రామానికి చెందిన బానోత్ రమేష్ - రమాదేవి దంపతుల కుమార్తె వివాహం సోమవారం ఘనంగా జరిగింది.ఈ వేడుకకు హాజరైన సర్పంచ్ బానోత్ సురేష్,నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం తన ఎన్నికల హామీలో భాగంగా,గ్రామంలోని ప్రతి ఆడబిడ్డ వివాహానికి అందజేసే రూ.5,016/- నగదును "మేనమామ కట్నం"గా వధువు తల్లిదండ్రులకు అందజేశారు.ఎన్నికల సమయంలో గ్రామస్తులకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటాను. ఆడబిడ్డల పెళ్లిళ్లకు మేనమామగా అండగా ఉంటానని చెప్పిన మాట ప్రకారం ఈ కానుకను అందజేస్తున్నాను.హామీ ఇచ్చినవే కాకుండా,గ్రామాభివృద్ధి కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతాను.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాను అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు,యువకులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కుంగ్ ఫు విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్ లు ప్రదానం

**- ముఖ్య అతిధులుగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, ఎస్సై రాంచంద్రయ్య**







**వార్త పత్రిక షాద్ నగర్ ఏప్రిల్ 06:** షాద్ నగర్ పట్టణం లోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ బాలరాజ్, మాస్టర్ అహ్మద్ ఖాన్ (బ్రు స్లీ ) అధ్వర్యంలో కుంగ్ ఫు విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్ లు ప్రదానం చేశారు. ఇందులో కుంగ్ ఫు విద్యార్థులు తమ అద్భుతమైన ప్రదర్శన కనబర్చి బెల్టులు, సర్టిఫికెట్ లు సొంతం చేసుకున్నారు. ఇందులో న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ కు చెందిన ప్రేమ్ కుమార్ మరియు నిఖిత్ గౌడ్ అద్భుతమైన ప్రదర్శన కనబర్చి బ్లాక్ బెల్ట్ సొంతం చేసుకున్నారు. బెల్టులు, సర్టిఫికెట్ లు గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, షాద్ నగర్ పట్టణ ఎస్సై రాంచంద్రయ్య చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి కాలంలో ఆడపిల్లల కు రక్షణ లేదని దాని కొరకు ప్రతి ఒక్కరు కుంగ్ ఫు, కరాటే లాంటి విద్యను నేర్చుకోవాలని అన్నారు. ఆత్మరక్షనే కాకుండా దేహాదారుద్యానికి ఈ విద్య ఎంతో ఉపయోగ పడుతుందని తెలి పారు.కార్యక్రమం లో మాస్టర్స్ బాలరాజ్, అహ్మద్ ఖాన్ (బ్రు స్లీ ),యువసత్తా లక్ష్మణ్ కుమార్,విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# పి.హెచ్.సి. చించోడు దగ్గర వాక్తాన్ ప్రోగ్రామును ప్రారంభించిన

**- ఆర్.శ్రీనివాసులు చించోడు సర్పంచ్ డాక్టర్ స్రవంతి పి.హెచ్.సి చించోడు**






**వార్త పత్రిక షాద్ నగర్ ఏప్రిల్ 06:** తెలంగాణ ప్రభుత్వము నడిపిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక హెల్త్ వీక్ లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చించోడులో గ్రామ సర్పంచ్ ఆర్ .శ్రీనివాస్ గారు మరియు డాక్టర్ స్రవంతి చే పి.హెచ్.సి. చించోడు దగ్గర వాక్తాన్ ప్రోగ్రామును ప్రారంభించిన ఆర్.శ్రీని వాసులు చించోడు సర్పంచ్ డాక్టర్ స్రవంతి పి.హెచ్.సి చించోడు తెలంగాణ ప్రభుత్వము నడిపిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక హెల్త్ వీక్ లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చించోడులో గ్రామ సర్పంచ్ ఆర్ .శ్రీనివాస్ గారు మరియు డాక్టర్ స్రవంతి గారి చే వాక్తాన్ ప్రోగ్రాం ప్రారంభించబడింది. ప్రోగ్రాం ప్రారంభించబడింది. ఈ ప్రోగ్రాం ఆర్గనైజర్ హెల్త్ ఎడ్యుకేటర్ జే.శ్రీనివాసులు ఆరోగ్యం పైన స్లోగన్లు చెబుతూ రోజు సరైన ఆహారం రేపటి మంచి ఆరోగ్యం శుభ్రమైన ఆహారం ఆరోగ్యకరమైన జీవితం సమతుల ఆహారం సంపూర్ణ ఆరోగ్యం జంక్ ఫుడ్కు నో చెప్పండి ఆరోగ్యానికి అవును చెప్పండి మంచి పోషణ మంచి రోగనిరోధక శక్తి అని వాక్తాన్ ప్రోగ్రామును ముందుకు నడిపించారు.వాక్తాన్ ప్రోగ్రాం అనంతరము ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ స్రవంతి గారు మాట్లాడుతూ నడక వలన మన శరీరంలోని రక్తము శుద్ధి అవుతుంది అని, శరీరానికి వ్యయం అవుతుంది అని, శరీరానికి రోగనిరోధక శక్తి పెరుగుతుంది అని, నడక వలన శరీరంలో చెడు కొవ్వు తగ్గుతుందని, కండరాలు బలపడతాయని, ఎముకలు బలంగా తయారవుతాయని, కీళ్లు చక్కగా పనిచేస్తాయని శరీరంలో నరాలు చక్కగా పనిచేస్తాయని, మనిషి ఆరోగ్యం మెరుగుపడుతుందని, నడక వలన మనిషి ఆయుషు పెరుగుతుందని తెలియజేశారు.అలాగే మంచి ఆహారము తీసుకోవడం వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని చెప్పారు. మనం తీసుకున్న ఆహారంలో తాజా పండ్లు తాజా కూరగాయలు గింజ ధాన్యాలు పాలు మొదలైనవి ఉండాలని, మనం తీసుకునే ఆహారంలో నూనె పదార్థాలు ఉప్పు ,కారము ,తీపి పదార్థాలు మరియు పులుపు తక్కువ ఉండాలని, మనం తీసుకునే ఆహారంలో పీచు పదార్థాలు, విటమిన్లు, ప్రోటీన్లు , క్యాల్షియం మరియు పొటాషియం ఎక్కువగా ఉండాలని డాక్టర్ స్రవంతి గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి, హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు , హెల్త్ సూపర్వైజర్లు శ్రీరామ, చంద్రకళ, ల్యాబ్ టెక్నీషియన్ అశోక్, చించోడు సర్పంచ్ ర్యాకల శ్రీనివాస్, డిప్యూటీ సర్పంచ్ రాజేందర్ రెడ్డి, వి జంగయ్య చౌలపల్లి సర్పంచ్ మరియు గిరిధర్, అంజయ్య, రవీందర్, ఉమామహేశ్వర్. శేఖర్, గోపాల్ నాయక్, రాజు,సంతోష్ నాయక్, జంగయ్య, ప్యాప రంగయ్య, సూర్యప్రసాద్, ఎండి గౌస్ ఖాన్ మరియు ఏఎన్ఎంలు , ఆశాలు పాల్గొన్నారు.

# వినూత్న సాగుతో సుస్థిర ఆదాయం

**- ఎల్ నినో పరిస్థితులపై అవగాహన**
**- పీఎండీఎస్తో బహుళ ప్రయోజనాలు**
**- ప్రకృతి వ్యవసాయంతో నేలకు మనిషికీ ఆరోగ్యం**
**- ఆధునిక విజ్ఞానాన్నీ సద్వినియోగం చేసుకోవాలి**
**- మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు**





**తుగ్గలి ఏప్రిల్ 6 (వార్త పత్రిక):-** రైతులు సంప్రదాయ పద్ధతులతో పాటు వినూత్న సాగు విధానాలను అనుసరించడం ద్వారా ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లోనైనా సుస్థిర ఆదాయం సాధ్యమవుతుందని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలిపారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా నేల సారాన్ని కాపాడటమే కాకుండా, మనుషుల ఆరోగ్యానికి కూడా భరోసా కల్పించవచ్చని, ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ (పీఎండీ ఎస్) విధానాన్ని అనుసరించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలిపారు. పీఎండీఎస్, ప్రకృతి సాగు విధానాలతో సాగు ఖర్చులు తగ్గించి వివిధ వాతావరణ పరిస్థితుల్లో రైతులకు సుస్థిర ఆదాయం సాధ్యం కావాలంటే పీఎండీఎస్, ట్రేసబిలిటీ, పార్టిసిపేటరీ గ్యారంటీ సిస్టమ్ (పీజీఎస్) సర్టిఫికేషన్ వంటివాటిపై దృష్టిసారించాలని.. వీటిని రైతులకు అవగాహన కల్పించారు. పీఎండీఎస్ ద్వారా ఉత్పత్తి అయ్యే పశుగ్రాసంతో పాలలో వెన్న శాతం పెరుగుతుందన్నారు. ఎల్ నినో పరిస్థితులపై అవగాహన కల్పించి.. ఆ పరిస్థితులను ఎదుర్కొనేలా సాగు విధానాలతో ప్రోత్సహించాలని సూచించారు. వినూత్న సాగు విధానాల అమల్లో తుగ్గలి మండలం నెం.1గా నిలపాలని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు మరియు రైతులు,పాల్గొన్నారు.

# శంషాబాద్ రాళ్లగూడ లో ఘనంగా లక్ష్మీ గణపతి యంత్ర ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం

**- ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించే కార్యక్రమాలు అభినందనీయం**
**- టిఆర్ఎస్ రాజేంద్రనగర్ ఇంచార్జ్ పటోళ్ల కార్తిక్ రెడ్డి**



**వార్తా పత్రిక , రాజేంద్రనగర్, ఏప్రిల్ 06 :** పురపాలక పరిధిలోని రాల్లగూడ ప్రకాష్ నగర్ లో సోమవారం లక్ష్మీ గణపతి యంత్ర ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు ఎంతో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ టిఆర్ఎస్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి, భాజపా నాయకులు కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధిలో రాల్లగూడ ప్రకాష్ నగర్ లో సోమవారం మాజీ జెడ్పిటిసి కౌన్సిలర్ లక్ష్మీ గణపతి దేవాలయ కమిటీ ధర్మకర్తలు బండి భాగ్యలక్ష్మి,శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన లక్ష్మీ గణపతి యంత్ర ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పటోళ్ల కార్తీక్ రెడ్డి తోకల శ్రీనివాస్ రెడ్డి వివిధ పార్టీల నాయకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. కాలనీ పెద్దల సమక్షంలో ఎంతో ఘనంగా నిర్వహించారు.తదనంతరం పూజలు,హోమం కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. సందర్భంగా పటోళ్ల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించే కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని భక్తితో కూడుకున్న ఇలాంటి కార్యక్రమాలు మానసిక ప్రశాంతతకు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గణేష్ గుప్తా, దూడల వెంకటేష్, మాజీ కౌన్సిలర్లు, ప్రకాష్ నగర్ కాలనీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, ఈశ్వరయ్య, సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, శివ, సాగర్, సుదర్శన్, బిక్షపతి, సతీష్, సంతోష్ రెడ్డి, యాదగిరి, సిద్దయ్య, తదితరులు,

కాలనీవాసులు, భక్తులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మన ఊరు మన జెండా పత్తికొండ నియోజకవర్గం బిజెపి యువ నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి

**- యువతకు నూతన దిక్సూచి**

**- పత్తికొండలో మాస్ లీడర్‌గా ఎదుగుతున్న తుగ్గలి నవీన్ రెడ్డి**



**తుగ్గలి ఏప్రిల్ 6 (వార్తాపత్రిక):-**పత్తికొండ నియోజకవర్గంలో యువతకు ప్రేరణగా నిలుస్తూ, ప్రజలతో మమేకమవుతూ మాస్ లీడర్‌గా ఎదుగుతున్న నాయకుడిగా తుగ్గలి నవీన్ రెడ్డి పేరు వేగంగా ముందుకు వస్తోంది. గ్రామస్థాయి నుంచి యువతను ఆకర్షిస్తూ పార్టీ కార్యకలాపాలను విస్తరించడంలో ఆయన చూపిస్తున్న చురుకుదనం విశేషంగా నిలుస్తోంది.
తాజాగా తుగ్గలి మండల కేంద్రంలో నిర్వహించిన “మన ఊరు -- మన జెండా” కార్యక్రమం ఈ మార్పుకు నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమాన్ని తుగ్గలి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ స్థాయిలో నిర్వహించగా, యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమానికి ఉత్సాహాన్ని తీసుకొచ్చారు. ఈ కార్యక్రమానికి స్టేట్ సెల్స్ కన్వీనర్ చిరంజీవి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, నవీన్ రెడ్డి చేస్తున్న కృషిని అభినందించారు. కార్యక్రమంలో బీజేపీ జెండా ఆవిష్కరణ ఘనంగా జరగగా, యువత నుంచి వచ్చిన స్పందన పార్టీకి పెరుగుతున్న బలం స్పష్టంగా చూపించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పత్తికొండ నియోజకవర్గంలో యువతను ఏకం చేస్తూ బీజేపీకి కొత్త శక్తిని అందిస్తున్న నాయకుడిగా తుగ్గలి నవీన్ రెడ్డి నిలుస్తున్నారని తెలిపారు. ఆయన పిలుపుకు స్పందిస్తూ యువత ముందుకు రావడం, పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనడం విశేషమన్నారు. చిరంజీవి రెడ్డి మాట్లాడుతూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ యువతకు అపార అవకాశాలు లభిస్తున్నాయని, ఆ దిశగా ప్రతి యువకుడు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బీజేపీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లడంలో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఇదే సమయంలో, తుగ్గలి నవీన్ రెడ్డి నాయకత్వంలో పత్తికొండలో బీజేపీకి మాస్ బేస్ ఏర్పడుతోందని, రాబోయే రోజుల్లో ఇది మరింత విస్తరించబోతుందని పార్టీ శ్రేణులు విశ్వాసం వ్యక్తం చేశాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా వైస్ ప్రెసిడెంట్ రంగన్న, తుగ్గలి మండల అధ్యక్షుడు లక్ష్మన్న, పత్తికొండ మండల అధ్యక్షుడు నరేష్, మద్దికేర మండల అధ్యక్షుడు శంకర్ బాబు, రాంపల్లి రంగయ్య, రాంపల్లి సురేంద్ర, లక్ష్మణ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల కు కనీస వేతనం

## 21000 ఇవ్వాలి బుద్దుల జంగయ్య డిమాండ్



**వార్త పత్రిక షాద్ నగర్ ఏప్రిల్ 06:**మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 21000 ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై జిల్లేడు చౌదరిగుడా మండలఎంపీడీవో కార్యాలయం ముందల ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బుద్దుల జంగయ్య మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రాథమిక పాఠశాల పిల్లలకైతే 6 రూపాయలు హైస్కూల్ పిల్లలకైతే 10 రూపాయలు భోజనాల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని ఈ రకంగా ఇవ్వడం ద్వారా ఏ రకమైన నాణ్యమైన భోజనం పిల్లలకు పెట్టాలో ప్రభుత్వమే సమాధానం చెప్పాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగారు నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగిపోయాయి అని ఆ మూలంగా మధ్యాహ్న భోజన కార్మికులు కొనలేకవండలేక పిల్లలకు వడ్డించ లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందని దాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అర్థం చేసుకుంట లేదో అని ఆవేదన వ్యక్తం చేశారు వచ్చే జూన్ నుంచి ఉదయం టిఫిన్ కూడా పెట్టాలని ప్రభుత్వం ప్రతిపాదన తయారు చేసిందని కానీ ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం పెట్టడం ద్వారా ఒక రోజు మొత్తం పని చేయాల్సిన అవసరం వస్తుందని అలాంటప్పుడు ప్రభుత్వమిచ్చే 3,000 వేతనం దేనికి సరిపోదు అని ఆయన తెలిపారు వారికి కనీస వేతనం 21000 ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ ప్రతిపాదనలు ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ పంపుతానని ఎంపీడీవో హామీ ఇచ్చారు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో కి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల గౌరవ అధ్యక్షులు జిల్లెల్ల వెంకటేష్ మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎండి చోటే మియా శేఖర్ గౌడ్ నాయకులు రమేష్ శివ కల లక్ష్మి షమీం బేగం మంజుల సత్తెమ్మ పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ మండలాన్ని డ్రగ్స్ రహిత మండలం గా మార్చాలి

**- సిపిఐ(మం) మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్**

**వార్త ప్రతిక :-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం స్థానిక ప్రజా సంఘాల భవనంలో కామ్రేడ్ బాణాల రాజన్న అధ్యక్షతానా జరిగిన సమావేశంలో మధు పాల్గొని మాట్లాడుతూ, మరిపెడ మండలంలోని గిరిజన తండాలుగా ఉన్నటువంటి నీళ్ల కుర్తి తండాలు, ఆళ్లగడ్డ తండా, , గమ్య తండా, నేతవత్ తండా, మరీ ముఖ్యంగా మున్సిపాలిటీ కేంద్రం లో ఇలా డ్రగ్స్ మాఫియా విపరీతంగా నడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు, దీనికి పూర్తిగా అడిక్ట్ అవుతున్నవారు ఇంటర్ నుంచి డిగ్రీ విద్యార్థులు అని తెలియజేశారు, ఎక్సైంజ్ అధికారులు, అదేవిధంగా లోకల్ పోలీసులు దీని మీద ఖచ్చితమైన నిఘా పెట్టినప్పటికీ, పూర్తిస్థాయిలో డ్రగ్స్ కంట్రోల్ కావడం లేదని విచారణ వ్యక్తం చేశారు, ఇప్పటికైనా , ప్రభుత్వ యంత్రాంగం అధికారులు, ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో మరో ప్రజా పోరాటం తప్పదని తెలియజేశారు
ఈ కార్యక్రమంలో మండల ఆర్గనైజర్ బాణాల రాజన్న, మండల కమిటీ సభ్యురాలు



ఐద్వా మండల కార్యదర్శి దొంతు మమత, వడపట్ల రాజశేఖర్, కొండ ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు

# శ్రీ.శ్రీ. ఆంజనేయస్వామి దేవాలయం లో. పాతపేట దేవాలయం లో. గర్భగుడి. పున నిర్మాణం నవగ్రహాల పూ



**వార్తాపత్రిక నారాయణపేట జిల్లా ఉట్కూర్ :** పాత పేట లో గర్భగుడి పునర్నిర్మాణం చేయడం జరిగింది. అదేవిధంగా . హోమం కార్యక్రమంపాల్గొన్న. ఉప సర్పంచ్. లక్ష్మీ రమేష్ గారు. 14వ వార్డు. సందాపురం సువర్ణ రవికుమార్ గారు. ముద్దం భారతి రాము గారు. కురువ మల్లమ్మ సాయిబన్న గారు.ఇట్టి కార్యక్రమంలో. పాతపేట కు. చెందిన పెద్దమనుషులు అదేవిధంగా బీర లింగేశ్వర నగర్. పెద్దమనుషులు పాల్గొనడం జరిగింది.

# ఉప్పర్ పల్లి...ఘనంగా స్వపరిపాలన దినోత్సవం




**వార్తాపత్రిక నారాయణపేట జిల్లా :**మక్తల్ మండలం ఉప్పర్ పల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం ను జరుపుకోవడం జరిగింది.ఐదవ తరగతి విద్యార్థులు అధికార్లుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించడం జరిగింది. కలెక్టర్ గా నానికుమార్, జిల్లా విద్యాధి కారిగా పవన్, ఎంఈఓ గా శ్రీశాంత్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా అఖిల్, ఉపాధ్యాయులుగా నందిని, గీత, తేజశ్రీ, మమత, దీపక్, వెంకటేష్, మహేష్, వరుణ్ తేజ, అరుణ్, నరేందర్, నాగార్జున్, హర్షవర్ధన్, రాజు లు వ్యవహరించారు. అనంతరం గ్రామ సర్పంచ్ రవితేజ,పాఠశాల ప్రధానోపా ధ్యాయులు రవీందర్ గార్లు మాట్లాడుతూ పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం జరుపుకోవడం వల్ల విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు,క్రమశిక్షణ,బాధ్యత భావం,సంభాషణ నైపుణ్యాలు పెరుగుతాయని పేర్కొన్నారు. అనంతరం స్వపరిపాలన దినోత్సవం లో ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో
గ్రామ ఉప సర్పంచ్ సురేష్, వార్డు సభ్యులు ఆంజనేయులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శివమ్మ, ఉపాధ్యాయులు పావని, జగదీష్ లు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**- మోడీ ప్రధానిగా దేశం ప్రగతి పథంలో ముందుకు**

**- మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు చింతల నందకిషోర్ గుప్తా**



**వార్తా పత్రిక , రాజేంద్రనగర్, ఏప్రిల్ 6 :** శంషాబాద్ పురపాలక పరిధిలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధిలో సోమవారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు చింతల నందకిషోర్ భాజపా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ కార్యకర్తలతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చింతల నందకిషోర్ గుప్తా మాట్లాడుతూ నరేంద్ర మోడీ సారధ్యంలోని దేశం ప్రగతి పథంలో ముందుకు వెళ్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు శ్రవణ్, బండి శ్రీ ను, బండారు శ్రీకాంత్, గోపి, ముఖేష్, కూరగాయల
శ్రీకాంత్, ప్రసాద్, చారి, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఇంటింటి కార్యక్రమానికి సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె నారాయణ రాక

**- ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు**



**వార్తా పత్రిక , రాజేంద్రనగర్, ఏప్రిల్ 06 :**ఇంటింటి సిపిఐ కార్యక్రమానికి సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె నారాయణ, జాతీయ సమితి సభ్యులు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య లు మంగళవారం నాడు శంషాబాద్ లో జరిగే కార్యక్రమానికి హాజరవుతున్నట్లు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలో సోమవారం శంషాబాద్ మండల కేంద్రంలోని ఒక హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ సిపిఐ జాతీయ నాయకులు నారాయణ అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించిన గొప్ప విప్లవకారుడు అని తెలిపారు. ఆయన ఇంటింటి సిపిఐ కార్యక్రమంలో ఎండను లెక్కచేయకుండా మండుటెండల్లో పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో ఆయన పాల్గొనడం క్రింది శ్రేణి నాయకత్వానికి ఆదర్శం అవుతారని ఆయన తెలిపారు. రేపటిఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

# వ్యవసాయానికి నూతన శక్తి

**- జిల్లేడు వెంకటేష్ నూతన ట్రాక్టర్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**




**వార్త పత్రిక షాద్ నగర్ ఏప్రిల్06:**జిల్లేడు చౌదరిగూడ మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పడకంటి వెంకటేష్ ఇటీవల కొనుగోలు చేసిన నూతన ట్రాక్టర్ వాహనాన్ని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ట్రాక్టర్‌కు పూజలు నిర్వహించి, వాహనం రైతుకు మరింత అభివృద్ధి, సిరిసంపదలను తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మన్నె కవిత నారాయణ, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, కౌన్సిలర్ పిల్లి శారద శేఖర్, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, జూపల్లి శంకర్, చెట్ల నరసింహా, మాజీ సర్పంచ్ రాజరామేశ్వర్ రెడ్డి, నాయకులు కుమార్ గౌడ్, అశోక్ యాదవ్, జిల్లేడు గ్రామ బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొని వెంకటేష్‌కు అభినందనలు తెలిపారు.
రైతులు ఆధునిక యంత్రాలను వినియోగించుకోవడం ద్వారా వ్యవసాయంలో మంచి ఫలితాలు సాధించవచ్చని అంజయ్య యాదవ్ పేర్కొన్నారు.

# నేడు జొన్నగిరిలో ప్రధానమంత్రి సూర్య గర్ ఉత్సవ్ ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు సౌర విద్యుత్ సదుపాయం కార్యక్రమం

**- తెలుగుదేశం పార్టీ తుగ్గలి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు**



**తుగ్గలి ఏప్రిల్ 6 (వార్త పత్రిక):-**పత్తికొండ శాసనసభ్యులు కె.ఇ.శ్యాం కుమార్ తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో ఉదయం 11 గంటలకు మంగళవారం “ప్రధానమంత్రి సూర్య గర్ ఉత్సవ్ ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు సౌర విద్యుత్ సదుపాయం ఏప్రిల్ 5వ తేదీ నుండి ఏప్రిల్ 14వ తేదీ 2026వరకు అంచనా మొత్తం.రు .25. 62 కోట్లు లబ్ధిదారుల సంఖ్య2056 మంది కి ప్రారంభించడం జరుగుతుంది కనుక తుగ్గలి మండలంలోని రాష్ట్ర నాయకులు ప్రజాసంఘాల నాయకులు కూటమి నాయకులు,బూత్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇంచార్జ్ లు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు అందరూ 11 గంటల కు జొన్నగిరి గ్రామం చేరుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుగ్గలి మండలం టిడిపి అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు తెలిపారు

# సర్పంచులకు ఘన సన్మానం

- గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలి
- మాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు



**రంగారెడ్డి ఏప్రిల్ 7 :** ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మాల సర్పంచ్ లకు మాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. హిమాయత్ నాగర్ లోని ఎం.ఎస్.ఎస్. గార్డెన్, లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలోని గ్రామాలలో మాల కులానికి చెందిన వ్యక్తులు సర్పంచులుగా ఎన్నుకోబడిన సందర్భంగా మాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ, వారు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మనకు ఎన్నో రోజులుగా గుడికి ,బడికి దూరం చేసిన మనువాద వ్యవస్థ నుండి ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోబడడానికి రాజ్యాంగా బద్ధంగా హక్కులు కలిపించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలపారు. మీపై నమ్మకం ఉంచి నీకు ఇచ్చిన ఈ బాధ్యతను గ్రామంలోని అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కుల, మత, బేధాలు లేకుండా గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. ప్రతి ఒక్కరూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకోవాలని ,ప్రస్తుతం రాజ్యాంగ ప్రమాదంలో పడుతుందని దీన్ని కపుడుకోవలని నూతన సర్పంచ్ లకు ,ఉపసర్పంచ్ లకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖుధావన్ పూర్, సర్పంచ్ ఎం.యాదయ్య, ,ఉమ్మెంతల్ సర్పంచ్ జానకి సుభాష్, కండ్లపల్లి సర్పచ్ పవిత్ర అబ్రహం,కడుమూర్ సర్పంచ్ శివశంకర్,కిష్టపూర్ సర్పంచ్ వరలక్ష్మి నర్సిములు, విజయ్, ఉపసర్పంచ్ నగేష్, జపర్ పల్లి, ఉప సర్పంచ్ అంజి, వివిధ గ్రామాల మాల ఉపసర్పంచ్ లు మరియు వార్డుమెంబర్స్ జపర్ పల్లి శ్రీనివాస్,మంచనపల్లి వెంకటయ్య,కంకల్ సురేందర్,,లక్నపూర్ నర్సిములు, వెంకటయ్య,లక్మిదేవ్ పల్లి నవీన్ కుమార్, వివిధ గ్రామాల వార్డ్ సభ్యులకు మాల ఎడ్యుకేషన్ ల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్, అంబేద్కర్ విజ్ఞాన వేదిక అధ్యక్షులు ఎన్.నర్సిములు, ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు, కార్యవర్గసభ్యులు రాంచెందర్,శ్రీశైలం,మాల మహానాడు నాయకులు సుల్తాన్ పూర్ వెంకటయ్య, కడుమూర్ రాజు, కిష్టపూర్ రాజు,కోళ్ల యాదయ్య,నారాయణ,లక్నపూర్ యాద య్య, శ్రీనివాస్, జంగయ్య,నర్సిములు,
మీడియా చిలపూర్ రా జు వివిధ గ్రామాల మాలమహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం గద్దర్ సేవలను గౌరవిస్తూ ఆయన పేరు మీద గద్దర్ నంది అవార్డు ప్రకటించడం అభినందనీయం

- సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్



**వార్త ప్రతిక :-మరిపెడ :** ప్రజా యుద్ధనౌకగా పేరుగాంచిన విప్లవ గాయకుడు గద్దర్ పై జరిగిన కాల్పుల ఘటనకు నేటికి 29 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఆ దాడిలో తీవ్రంగా గాయపడినప్పటికీ ఆయన వెనక్కి తగ్గకుండా ప్రజల హక్కుల కోసం తన పోరాటాన్ని కొనసాగించారు. అనంతరం ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటుగా మారింది.అయినప్పటికీ, ఆయనపై జరిగిన కాల్పుల ఘటన వెనుక ఉన్న అసలు నిందితులను గుర్తించి శిక్షించడంలో వరుస ప్రభుత్వాలు విఫలమవడం అత్యంత బాధాకరం అని సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్ తెలిపారు.మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ, గద్దర్ ప్రజల హక్కుల కోసం తన గళాన్ని అంకితం చేసిన మహానుభావుడని, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని చెప్పారు. తన పాటలు మరియు సాంస్కృతిక ఉద్యమాల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించడానికి బలమైన పునాది వేశారని గుర్తు చేశారు.ఇదిలా ఉండగా, ప్రస్తుత ప్రభుత్వం గద్దర్ సేవలను గౌరవిస్తూ ఆయన పేరు మీద గద్దర్ నంది అవార్డు ప్రకటించడం అభినందనీయం అని అన్నారు. ఇది ఆయన కళా సేవలకు తగిన గౌరవంగా భావించాలి.అయితే గద్దర్ పై జరిగిన కాల్పుల ఘటనకు ఇప్పటికీ పూర్తి న్యాయం జరగకపోవడం దురదృష్టకరం. ఈ కేసును తిరిగి సమగ్రంగా విచారణ చేసి అసలు నిందితులను బయటపెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో రవి, మల్సూర్, యాకయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వీసారపు శ్రీపాల్ రెడ్డి









**వార్త ప్రతిక :-మరిపెడ :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణ పరిధిలోని పలు వార్డులకు చెందిన లబ్దిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం అంద చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వీసారపు శ్రీపాల్ రెడ్డి ఈ సందర్భంగా అయన సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచ ంద్రు నాయక్ కృషితో పేదలకు సంక్షేమ పథకాలు అండగా నిలుస్తున్నాయని పేర్కొ న్నారు.వారి వెంట.వార్డు కౌన్సిలర్లు .జాటోతు సురేష్ గుగులోతు నీలా లచ్చిరామ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు
అలువాల ఉపేందర్ ప్రజాపతి గంధసిరి భిక్షపతి.భాషిపంగు రవికాంత్.గంధసిరి లింగన్న భాషిపంగు ఇద్దయ్య జానీ పాషా.భాషిపంగు చంటి తదితరులు పాల్గొన్నారు

## మరిపెడ మండలంలో ముమ్మరంగా టీబీ నిర్ధారణ పరీక్షలు: 58 శాంపిల్స్ సేకరణ

- వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి



**వార్త ప్రతిక :-మరిపెడ :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో టీబీ (క్షయ) వ్యాధి నిర్మూలనలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం ప్రత్యేకంగా కళ్ళే (స్పుతుమ్ నమూనాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది గ్రామ గ్రామాన పర్యటించి అనుమానితుల నుండి నమూనాలను సేకరించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల నుండి మొత్తం 58 శాంపిల్స్‌ను సేకరించి, తదుపరి పరీక్షల నిమిత్తం జిల్లా కేంద్రానికి పంపినట్లు తెలిపారు. టీబీ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రెండు వారాలకు మించి దగ్గు ఉన్నవారు వెంటనే పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు.ఉచిత చికిత్స మరియు ప్రోత్సాహకం.పరీక్షల్లో టీబీ నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం తరపున 6 నెలల పాటు ఉచితంగా మందులు అందజేస్తామని డాక్టర్ తెలిపారు. వీటితో పాటు రోగి పోషకాహారం కోసం ప్రభుత్వం ప్రతి నెలా నిక్షయ్ పోషణ్ యోజన కింద ఆర్థిక ప్రోత్సాహకాన్ని నేరుగా వారి ఖాతాల్లోనే జమ చేస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ఓ మంగమ్మ, సూపర్వైజర్లు ఆచార్యులు, లక్ష్మి కుమారి, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, ల్యాబ్ టెక్నీషియన్ అనిత మరియు ఆశా ఆరోగ్య కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక వ్యాపారులపై ప్రత్యేక నిఘా

- న్యూస్ పేపర్ లో వచ్చే ప్రతికూల వార్తలపై ప్రత్యేక దృష్టి
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్ ఏప్రిల్ 7 :** ప్రజా వాణి పిర్యాదులు, ప్రతి రోజు న్యూస్ పేపర్ లో వచ్చే ప్రతికూల వార్తలపై ప్రత్యేక దృష్టి సారించి అధికారులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు.
సోమవారము వీడియో కాన్ఫరెన్సు హాలు నందు అన్ని శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో అధికారులను ఉద్దేశించి కలెక్టర్, మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయని, ప్రజల నుండి వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖలు సమగ్రంగా పరిశీలించి, వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి ఫిర్యాదులను ఎన్ ఐ సి లో అప్డేట్ చేసి పంపిస్తామన్నారు. లాగిన్ లో చెక్ చేసి మీ శాఖలకు సంబంధించిన దరకాస్తులకు అప్డేట్ చేయాలనీ తెలిపారు. వ్యవసాయం, పంచాయతి రాజ్, (అక్రమ ఇసుకరణాపై ప్రత్యేక నిఘా పెట్టాలి.. ) ఎ డి మైన్స్ , అటవీ శాఖ, ఇంజనీరింగ్ శాఖలు , విద్యుత్, అంగన్వాడి, విద్యా శాఖ, మున్సిపాలిటీలు, ఆర్ అండ్ బి, శాఖలకు సంబంధించిన పెండింగ్ దరకాస్తులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఇటీవలి కాలంలో ప్రతి రోజు దినపత్రికల్లో ప్రచురితమైన ప్రతికూల వార్తలపై కూడా ప్రభుత్వం స్పందిస్తోందని, వాస్తవ పరిస్థితులను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రచురితమైన అంశాలపై సంబంధిత అధికారులు వెంటనే నివేదికలు డి పి ఆర్ ఓ ద్వార పంపించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ మంగి లాల్ , డి ఆర్ డి ఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ లు, తహసిల్దార్లు ,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.


# మరో భూసేకరణపై కాంగ్రెస్ కన్ను...

- ఆందోళనలో రైతులు
- ప్రాణం పోయినా మా భూములు ఇవ్వం..
- జిల్లా కలెక్టర్, కు బట్లచందారం రైతుల వినతి




**పరిగి ఏప్రిల్ 7 :** జిల్లాల్లో భూసేకరణ పేరిట రైతుల భూములు గుంజుకోవడమే రేవంత్ సర్కార్ పనిగా పెట్టుకుంది. కాంగ్రెస్ సర్కార్ ఆడుతున్న చెలగాటం... అమా యక రైతులకు శాపంగా మారింది. నిరుపేద రైతుల భూములను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా స్వాధీనం చేసుకునే ప్రయత్నం శరవేగంగా సాగుతున్నది. ఇప్పటికే ఇండస్ట్రియల్ పార్కు పేరిట పరిగి మండలం కాళ్లాపూర్, రాపోలు, గ్రామాల పరిధిలో 1,197 ఎకరాల భూసేకరణకు నోటిఫికేషన్ విడుదలైంది. భూసేకరణను వ్యతిరేకిస్తూ..భూములు కోల్పోతున్న.. కడ్లాపూర్, రాపోలు, రైతులు, గత 14 రోజులుగా రిలే నిరాహార దీక్షలు, రాస్తారోకోలు, చేస్తూ ప్రభుత్వ తీరుని వ్యతిరేకిస్తున్నారు. రోజుకోచోట భూసేకరణ నోటిఫికేషన్‌తో పేద రైతుల భూములు దౌర్జన్యంగా సేకరించే ప్రయత్నం చేస్తుంది. తమ కుటుంబాలకు ఉన్న ఆధారాన్ని గుంజుకొని, 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చేతుల్లో పెడితే ఎలా బతకాలి? అని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఓ వైపు భూసేకరణకు వ్యతిరేకంగా రెండు గ్రామాల రైతులు, 14 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తుంటే. మరో మూడు గ్రామాలపై ప్రభుత్వం భూసేకరణ పిడుగు వేసింది. అక్రమంగా భూసేకరణకు సిద్ధమైన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ.. నోటిఫికేషన్ రద్దు చేయాలని సోమవారం జిల్లా కలెక్టర్, కు వినతి పత్రం అందజేసిన బట్లచందారం, గ్రామ రైతులు, అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ని కలిసి తమ గోడు చెప్పుకొని మా భూములను కాపాడాలని వినతిపత్రం అందజేయడం జరిగింది.

### - దోమ మండలంలో పట్టా భూములపై సర్కార్ కన్ను



దోమ మండల పరిధిలోని మరో మూడు గ్రామాల్లో ఏకంగా 830 ఎకరాల సేకరణకు నోటిఫికేషన్ జారీ చేసింది. కొండాయిపల్లి,లో 371.24 ఎకరాల పట్టా భూమి, అంతారెడ్డిపల్లి,లో 209.03 ఎకరాల పట్టా భూమితో పాటు బట్ల చందారం, 235 ఎకరాల పట్టా భూమి, 12.30 ఎకరాల అసైన్డ్ భూముల్ని తీసుకోనున్నట్టు అందులో పేర్కొన్నారు. టీజీఐఐసీ ఏర్పాటు చేసే ఇండస్ట్రియల్ పార్కు కోసం ఈ భూముల్ని సేకరిస్తున్నట్టు వెల్లడించారు. మొత్తంగా 815.27 ఎకరాల పట్టా భూమిని రైతుల నుంచి తీసుకొని పరిశ్రమలకు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నది. మా ప్రాణాలు పోయినా మా భూములు ఇచ్చేది లేదంటూ.. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేక విధానంపై రైతులు మండిపడుతున్నారు. మా పట్ట భూముల పోతే మేము రోడ్డు మీద పడతామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఎప్పుడు ఏ గ్రామంలో ఇండస్ట్రియల్ పార్కు పేరిట భూ సేకరణ పిడుగు పడుతుందోనని రైతులు కంటి మీద కునుకులేకుండా ఆందోళన చెందుతున్నారు. కాగా ఇవేవో మారుమూల ప్రాంతాల్లో ఉన్న భూములు కూడా కావు. సరిగ్గా శంషాబాద్-లగచర్ల రేడియల్ రోడ్డుకు సమీపంలోని భూములు కావడంతో అభివృద్ధి ఫలాలను అనుభవించాల్సిన రైతులు, ఇప్పుడు బజారున పడే దుస్థితి నెలకొన్నది. వాపోయారు.

### - భూ సేకరణను వెంటనే రద్దు చేయాలి..

### కలెక్టర్ ను కలిసిన రైతులు

మా జీవనాధారమే మా భూములు వ్యవసాయం చేసుకుంటేనే మా బ్రతుకులు అంటూ.. బోరున విలపిస్తూ.. భూ సేకరణకు సంబంధించి నోటిఫికేషన్లు వెంటనే రద్దు చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్, ను కలిసి రైతుల గోడు వినిపించి వినతి పత్రం ఇచ్చిన బట్ల చందారం గ్రామ రైతులు, అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ని కలిసి మా భూములను కాపాడండి సార్ అంటూ.. వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం రైతులు మాట్లాడుతూ.. మా గ్రామంలో సాగు భూములను గుంజుకొనేందుకు కాంగ్రెస్ సర్కార్ నోటిఫికేషన్ ఇచ్చింది. ఇండస్ట్రియల్ పార్క్ పేరిట 235 ఎకరాల పట్టాభూమి, 12. 30 ఎకరాల లావణి భూములు, ఉన్నాయి. వాటిని లాక్కొని కంపెనీలు పెడుతారట. మా గ్రామంతోపాటు కొండాయిపల్లి, అనంతరెడ్డిపల్లిలోనూ భూ సేకరణ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. పెద్ద పెద్ద చదువులు చదువుకొని ఉద్యోగాల నోటిఫికేషన్ వేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో ఉన్న కాస్త భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. ఇప్పుడు కంపెనీల పేరుతో మాకు ఉన్న కాస్త భూమిని తీసుకొని మాకు పొట్ట కొట్టకండి అంటూ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో భూములు కోల్పోతున్న..
బట్ల చందారం, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ఆరోపణలు చేసిన వారికి యావజ్జీవ కారాగార శిక్ష వారిపై నా భార్య ఫిర్యాదు

ఎన్నికలను ప్రభావితం చేసే లక్ష్యంతో తన సతీమణి రిణికి భూయాన్ శర్మపై కాంగ్రెస్ తప్పుడు ఆరోపణలు చేస్తోందని ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ వ్యాఖ్యానించారు. ఇందుకోసం పాకిస్థాన్ సోషల్ మీడియా గ్రూప్ నుంచి తప్పుడు సమాచారం సృష్టించిందని మండిపడ్డారు. ఈ విషయంపై కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేడాపై తన భార్య ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసిందని తెలిపారు. వారు చేసిన పనికి తప్పకుండా యావజ్జీవ కారాగార శిక్ష పడుతుందని సీఎం దుయ్యబట్టారు. హిమంత బిశ్వ శర్మ సతీమణికి 3 దేశాల పాస్‌పోర్టులు ఉన్నాయని, దాంతోపాటు ఆమె ఆస్తులను ఆయన అఫిడవిట్‌లో వెల్లడించకుండా దాచి పెట్టారని కాంగ్రెస్ పార్టీ నాయకులు పవన్ ఖేడా, గౌరవ్ గొగొయ్ ఆదివారం తీవ్ర ఆరోపణలు చేశారు. అయితే, అది జరిగిన మరుసటి రోజు హిమంత విలేకరుల సమావేశంలో ఈ మేరకు వ్యాఖ్యానించారు. తన సతీమణిపై, తరుణ్ గొగొయ్ కుమారుడు గౌరవ్ గొగొయ్ ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తూ ఇంత నీచానికి దిగజారడం దురదృష్టకరమని



సీఎం హిమంత వ్యాఖ్యానించారు. వారు వెల్లడించిన సమాచారం పాకిస్థాన్ సోషల్ మీడియా గ్రూప్?తో సంబంధాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు."ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పవన్ ఖేడా, గౌరవ్ గొగొయ్ వెల్లడించిన సమాచారానికి ఒక పాకిస్థానీ సోషల్ మీడియా గ్రూపుతో సంబంధాలు ఉన్నాయి. నా భార్యపై ఆరోపణలు చేయడానికి కాంగ్రెస్ ఉపయోగించిన పత్రాలను 'పాకిస్థానీస్ ఇన్ అజ్మాన్' అనే సోషల్ మీడియా గ్రూపు నుంచి సేకరించారు. పాకిస్థాన్‌కు చెందిన ఒక వ్యక్తి పోగొట్టుకున్న పాస్‌పోర్టుపై ఆమె ఫొటోను మార్ఫింగ్ చేశారు. అయితే, ఇలా చేయడానికి కాంగ్రెస్ తీసుకోవడం నాకు చాలా ఆందోళన కలిగిస్తోంది. వారు చేసింది కేవలం మోసం మాత్రమే కాదు. దేశానికి వ్యతిరేకంగా చేసిన నేరం."- హిమంత బిశ్వ శర్మ, అసోం ముఖ్యమ ంత్రికాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా 11 టీవీ షోలుమరోవైపు, అసోం న్నికలను ప్రభావితం చేయడానికి దాయాది దేశం విస్తృత ప్రయత్నాలు చేస్తోందని హిమంత ఆరోపించాం ు. కాంగ్రెస్ పార్టీ గెలవాలనేదే లక్ష్యంగా పెట్టుకుని కనీసం 11 టీవీ చర్చా కార్యక్రమాలు చేసినట్లు తెలిసిందని ఆయన పేర్కొన్నారు. హిమంత, భార్యపై పవన్‌ఖేడా తీవ్ర ఆరోపణలు ఇదిలా ఉండగా, ఆదివారం రోజు కాంగ్రెస్ ప్రచార విభాగం అధిపతి పవన్? ఖేడా హిమం త తీవ్ర ఆరోపణలు చేశారు. హిమంత భార్య రిణికి భూయాన్ శర్మపై తాము చేసిన మూడు పాస్‌పోర్ట్ ఆరోపణలకు మరిన్ని ఆధారాలను త్వరలోనే తమ పార్టీ సమర్పిస్తుందని పవన్ ఖేడా తెలిపారు. రిణికి భూయాన్ శర్మ వద్ద మూడు పాస్‌పోర్టులు ఉన్నాయని, ఆ దంపతులు తమ కుమారుడితో కలిసి అమెరికాలో రూ. 52,000 కోట్ల విలువైన వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారని పవర్ ఖేడా ఆరోపించారు .అయితే, ఎన్నికల సంఘం హిమంతపై చర్యలు తీసుకోవాలని ఖేడా డిమాండ్ చేశారు. అలాగే హిమంత భార్య రిణికి సంబంధించిన ఆస్తులను దాచిపెట్టినందుకు నామినేషన్‌ను రద్దు చేయాలని కూడా డిమాండ్ చేశారు. అలాగే, రిణికికి దుబాయ్‌లో రెండు చోట్ల ఆస్తులున్నాయని ఖేడా ఆరోపించారు. అయితే, ఖేడా ఆరోపణలను హిమంత తీవ్రంగా ఖండించారు. ఇవి దురుద్దేశపూర్వకమైనవి స్పష్టం చేశారు. ఆరోపణలు చేసిన వారిపై 48 గంటల్లో క్రిమినల్, పరువు నష్టం కేసులను వేస్తామని హెచ్చరించారు.అసోం ఎన్నికల సమరంకాగా, అసోంలో 126 నియోజకవర్గాలకు గానూ ఏప్రిల్ 9న ఒకే విడతలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల వేడి రోజురోజుకు పెరిగిపోతోంది. అధికార, విపక్షాలు ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు చేసుకుంటున్నారు.

## యూసీసీ, వన్ నేషన్-వన్ ఎలక్షన్‌పై అందరూ చర్చిస్తున్నారు

**న్యూఢిల్లీ:** ఉమ్మడి పౌరస్మృతి, వన్ నేషన్, వన్ ఎలక్షన్ గురించి తమ ప్రభుత్వం పాజిటివ్ కోణంలో ఆలోచిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. తమ పార్టీ అమలు చేయాల్సిన ఎజెండాల్లో ఆ రెండూ మిగిలి ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే వీటి గురించి దేశ ప్రజలు సీరియస్‌గా ఆలోచిస్తున్నారన్నారు. బీజేపీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా వర్చువల్‌గా కార్యకర్తలను ఉద్దేశించి మోదీ ప్రసంగించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో బీజేపీ కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కాంగ్రెస్ పార్టీ వారిని టార్గెట్ చేసిందన్నారు. బెంగాల్, కేరళ రాష్ట్రాల్లో అనేక బీజేపీ మంది కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పారు. ఆ రాష్ట్రాల్లో హింస అనేది రాజకీయ సంస్కృతిగా మారిందన్నారు. తమ మిషన్ ఇంకా కొనసాగుతోందని, ఉమ్మడి పౌరస్మృతితో పాటు వన్ నేషన్, వన్ ఎలక్షన్ గురించి దేశంలో తీవ్ర చర్చ జరుగుతోందని, పాజిటివ్ కోణంలో ముందుకు వెళ్తున్నామన్నారు.వన్ నేషనల్ వన్ ఎలక్షన్ కింద లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహిస్తారు. ఇక యూసీసీ కింద ఏ మతస్థులవారైనా పెళ్లి, దత్తత లాంటి ఇతర అంశాల్లో అందరికీ ఒకే విధంగా చట్టాన్ని



రూపొందించనున్నారు. ప్రతి సవాల్‌ను ఎదుర్కొనేందుకు బీజేపీ కృషి చేస్తున్నట్లు ప్రజలు గుర్తించారని మోదీ అన్నారు. గతంలో పాజిటివ్ ఫలితాలు సాధించామని, భవిష్యత్తులోనూ పాజిటివ్ ఫలితాలు ఉంటాయన్నారు. బ్రిటీష్ కాలం నాటి వందల సంఖ్యలోని నల్ల చట్టాలను రద్దు చేశామని, ప్రజాస్వామ్య బద్ధంగా కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించామని, జనల్‌క్యాటగిరీలో పేదల పిల్లలకు 10 శాతం కోటా, ట్రిపుల్ తలాక్, పౌరసత్వ సవర్ణ బిల్లు, అయోధ్యలో రామాలయ నిర్మాణం సంపూర్ణమయ్యాయి. బీజేపీ పార్టీ కార్యకర్తలు తమ స్వంత పార్టీని తల్లి తరహాలో చూసుకుంటారన్నారు. పార్టీ ఫౌండేషన్ డే అనేది రాజకీయ ఈవెంట్ కాదు అని, అది భావోద్వేగమైందన్నారు.


## ఢిల్లీ అసెంబ్లీలో భద్రతా లోపం.. స్పీకర్ కారుపై ఇంకు చల్లిన దుండగుడు



**న్యూఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీలో తీవ్ర భద్రతా లోపం జరిగింది. ఓ దుండగుడు తన కారుతో అసెంబ్లీ లోపలికి ప్రవేశించాడు. గేటును కారుతో ఢీకొట్టి అసెంబ్లీ ఆవరణలోకి వెళ్లాడు. గేటు నెంబర్ 2 వద్ద మధ్యాహ్నం రెండు గంటలకు ఈ ఘటన జరిగింది. కారుకు యూపీ రిజిస్ట్రేషన్ నెంబర్ ఉన్నది. ఆ కారులో వచ్చిన డ్రైవర్.. అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తా ఆఫీసు దిశగా వెళ్లాడు. అక్కడ నుంచి వెనుదిరిగే ముందు అతను ఫ్లవర్ బొకే ఉంచినట్లు ఢిల్లీ సెక్రటేరియేట్ అధికారి తెలిపారు. ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. భద్రతా వైఫల్యం జరిగినట్లు అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. సెక్యూర్టీ ఉల్లంఘన ఘటన కింద దీన్ని భావిస్తున్నారు. ఇటీవల ఢిల్లీ అసెంబ్లీ సెషన్స్ జరుగుతున్న సమయంలో బాంబు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. స్పీకర్ కారుపై ముసుగులో ఉన్న ఓ దుండగుడు ఇంకు చల్లినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత ఆ వ్యక్తి పరారీ అయ్యాడు. బాంబు డిస్పోజల్ స్క్వాడ్ ప్రస్తుతం అక్కడ తనిఖీలు నిర్వహిస్తోంది. ఫ్లవర్ బొకేలో ఎటువంటి పదార్థం లేదని తేల్చారు.

# సమ్మర్ ఎఫెక్ట్ అయోధ్య బాలరాముడికి లస్సీ, ఫ్రూట్ జ్యూస్ దీపాల బదులు పువ్వుల హారతి

**అయోధ్య:** అయోధ్యలోని రామాలయంలో వాతావరణ మార్పులకు అనుగుణంగా రామ్?లల్లా సేవా విధానంలో మార్పులు చేపట్టారు. బాలరూపంలో పూజలు అందుకుంటున్న రామ్‌లల్లాను రాజకుమారుడిలా సేవించేందుకు ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో భోగాల్లో మార్పులు చేసి, చల్లదనం కలిగించే పదార్థాలను సమర్పిస్తున్నారు.రామ్‌లల్లాకు నూలు వస్త్రాలను మాత్రమే ఇప్పటివరకు ఖీర్, పూరీ, రబ్డీ, పెడా వంటి తీపి పదార్థాలను భోగంగా సమర్పించగా, ఇప్పుడు వాటి స్థానంలో పెరుగు, పండ్లు, జ్యూస్, లస్సీ వంటి తేలికపాటి- చల్లదనం ఇచ్చే ఆహార పదార్థాలను ప్రతిరోజూ సమర్పిస్తున్నారు. అదేవిధంగా రామ్?లల్లాకు నూలు వస్త్రాలను మాత్రమే ధరింపజేస్తున్నారు. వేడి నుంచి రక్షణ కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. పువ్వులతోనే రాముడికి హారతిమరో ముఖ్యమైన మార్పు హారతి విధానంలో కనిపిస్తోంది. పౌర్ణమి తర్వాత నుంచి దీపాలతో హారతి ఇవ్వడం నిలిపివేసి, పూలతో హారతి ఇస్తున్నారు. దీపాల వేడి రామ్ుస లల్లాకు తాకకుండా ఉండాలనే



ఉద్దేశంతో ఆ నిర్ణయం తీసుకున్నట్లు ఆలయ పూజారులు తెలిపారు. రామాలయంలో ప్రాణ ప్రతిష్ఠ అనంతరం నుంచి రామ్‌లల్లాకు జీవంతమైన సేవా విధానం కొనసాగుతోంది. రోజువారీ పూజలు, భోగాలు, హారతులు అన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నారు. ఈ సేవల కోసం శ్రీ రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ 24 మంది పూజారులను నియమించింది.56 భోగాల్లో కూడా మార్పులు చేసిన ట్రస్ట్‌ఆలయ ట్రస్ట్ సభ్యుడు డాక్టర్ అనిల్ మిశ్రా మాట్లాడుతూ, వాతావరణ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి భోగాలను నిర్ణయిస్తామని తెలిపారు. ప్రస్తుతం వేసవిని దృష్టిలో పెట్టుకుని 56 భోగాల్లో కూడా మార్పులు చేసి, తగిన విధంగా సమర్పిస్తున్నా మని చెప్పారు. ఇక రామాలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా భక్తులను ఆకట్టుకుం టున్నాయి. యజ్ఞశాలలో 3 నుంచి 15 ఏళ్ల మధ్య వయస్సున్న 25 మంది పిల్లలు భరతనాట్యం ద్వారా శ్రీరాముని జీవన ఘట్టాలను అద్భుతంగా ప్రదర్శించారు. సోనికా శ్రీవాస్తవ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిల్లలు తమ హావభావాలు, కళ్ల చూపులు, శరీర కదలికలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. గాజియాబాద్‌కు చెందిన శివ డాన్స్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులు ఆ ప్రదర్శనలో పాల్గొన్నారు.సీతమ్మ జన్మోత్సవాన్ని ఘనంగా!ఇదిలా ఉంటే, రామాలయంలో తొలిసారిగా సీతమ్మ జన్మోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. ఏప్రిల్ 25న వైశాఖ నవమి సందర్భంగా ఈ వేడుకలు జరగనున్నాయి. ఆలయంలోని మొదటి అంతస్తులో శ్రీరాముడితో పాటు సీతమ్మ విరాజమానంగా ఉన్నారు. ఈ సందర్భంగా గర్భగుడిలో అలంకరణలు చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.ఆ ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలుఅయోధ్యలోని ఇతర సీతమ్మ ఆలయాల్లో కూడా జన్మోత్సవ వేడుకలు ఘనంగా జరగనున్నాయి. రంగ మహల్, జానకి మహల్, సద్గురు సేవాసదన్, విభూతి భవన్, కనక్ మహల్, చిన్న దేవకాళీ ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యంగా చిన్న దేవకాళీ ఆలయం నుంచి నవమి పర్వదినం ముందు భారీ రథయాత్ర నిర్వహించనున్నారు.శ్రీ రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఈసారి వార్షిక క్యాలెండర్‌లో సీతమ్మ జన్మోత్సవాన్ని కూడా చేర్చింది. ప్రతి సంవత్సరం దేవతల తిథులకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించే క్రమంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా మొదటి అంతస్తులోని రామదర్శనంలో ప్రత్యేకంగా అలంకరణలు చేసి, భక్తులకు దర్శనమివ్వనున్నారు. మొత్తానికి, అయోధ్య రామాలయంలో వాతావరణానుసారం సేవా విధానంలో మార్పులు చేస్తూ, సంప్రదాయం మరియు భక్తిని సమన్వయం చేస్తూ కార్యక్రమాలు నిర్వహించడం విశేషంగా నిలుస్తోంది.

# మన డేటాకు ఎలాంటి రక్షణ ఉందో తెలియనివ్వడంలేదు

భారతదేశపు డేటా సార్వభౌమాధికారంపై కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గ్లోబల్ టెక్ రేసులో భారత్ ముందంజలో ఉండాలి కానీ మన డేటాకు ఎలాంటి రక్షణ ఉందో తెలియకుండా దేశాన్ని చీకటిలో ఉంచుతున్నారని ఆయన విమర్శించారు. భారతదేశపు డేటా దేశ ప్రజలకే చెందుతుందని రాహుల్ స్పష్టం చేశారు. ఆర్థిక వ్యవస్థలో ఏఐ వినియోగం కంపెనీలను బలోపేతం చేయడానికి, ఉద్యోగాలను సృష్టించడా నికి ఉపకరిస్తుందని అన్నారు. అందుకే అమెరికాతో జరిగిన ఇటీవలి వాణిజ్య ఒప్పందంపై మూడు ప్రశ్నలు అడిగినట్లు చెప్పారు.అమెరికాతో వాణిజ్య అడ్డంకులను తగ్గించడం అంటే మన డేటా విషయంలో అర్థం ఏంటని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. మన ఆరోగ్య డేటా, ఆర్థిక డేటా, ప్రభుత్వ డేటా బేస్‌లు భారత్‌లోనే ఉంటాయా అని అడిగారు. విదేశీ కంపెనీలు డేటాను ఇక్కడే నిల్వ చేయాలని, మన సొంత నిర్మించడానికి దానిని ఉపయోగించాలని భారత్ ఆదేశించగలదా అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ప్రభుత్వం దేని గురించి చర్చలు



జరుపుతోందో దేశానికి చెప్పడానికి నిరాకరిస్తోందని ఆయన ఆరోపించా రు. మెరుగైన భవిష్యత్తును నిర్మించుకోవడానికి మన డేటాను మనమే సొంతంగా నిర్వహిం చడం, ఉపయోగించుకోవ డం మన హక్కని ఆయన అన్నారు. రాహుల్ తన వాట్సాప్ ఛానెల్‌లో ఒక పోస్ట్‌లో ఇలా అన్నారు.డేటా నిల్వపై విధాన మార్పులు ఉంటాయా?ఏప్రిల్ 1న లోక్‌సభలో ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖకు రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నల్లో కూడా ఇదే అంశాలను ప్రస్తావించారు. అమెరికా- భారత్ సంయుక్త ప్రకటనలో డిజిటల్ ట్రేడ్ అడ్డంకులు తగ్గించాలనే నిర్ణయాన్ని, దేశ డేటాకోరారు. నియంత్రణపై ప్రభావం పడుతుందా? వంటి ప్రశ్నలు అలాగే, ఆర్థిక వ్యవస్థలు, డిజిటల్ ఐడెంటిటీ, ఆరోగ్య డేటాబేసులు, టెలికాం కోరారు. దేశీయ డేటాను అభివృద్ధి, దేశీయ విలువ సృష్టి, వ్యూహాత్మక డిజిటల్ స్వయం ప్రతిపత్తి దెబ్బతినకుండా ఎలాంటి భద్రతా చర్యలు తీసుకుంటున్నారో కూడా అడిగారు.భారత్‌లో బలమైన ఐటీ రంగం ఉంది!అనంతరం, కేంద్ర ప్రభుత్వం తరఫున ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద స్పందించారు. భారత్‌లో బలమైన ఐటీ రంగం ఉందని ఆయన తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఈ రంగంలో 280 బిలియన్ డాలర్లకు పైగా ఆదాయాలు, 225 బిలియన్ డాలర్లుగా పైగా ఎగుమతులు ఉన్నాయని చెప్పారు. అంతేకాదు, ఈ రంగంలో 60 లక్షల మందికి పైగా ఉపాధి లభిస్తోందని పేర్కొన్నారు. అందువల్ల డిజిటల్ ట్రేడ్ భారత్ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. ప్రపంచ దేశాలతో భాగస్వామ్యాన్ని విస్తరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, యునైటెడ్ కింగ్‌డమ్, యూరోపియన్ యూనియన్‌లతో కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల్లో డిజిటల్ ట్రేడ్ కీలక భాగమని వివరించారు. అయితే, ఈ ఒప్పందాల ద్వారా భారత్ తన ప్రయోజనాలను కాపాడుకుంటూనే మార్కెట్ అవకాశాలను విస్తరించుకుందని తెలిపారు. ప్రస్తుతం చర్చలో ఉన్న భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం డిజిటల్ ట్రేడ్ రంగంలో మరింత సహకారం పెంచడమే లక్ష్యమని చెప్పారు. సాంకేతికతలను ముందుకు తీసుకెళ్లడంలో భారత్ తన నియంత్రణ హక్కులను పూర్తిగా కాపాడుకుందని, అంతర్జాతీయ సహకారం, సాంకేతిక అభివృద్ధి మధ్య సమతౌల్యం స్పష్టం చేశారు. ఈ ఒప్పందాలు ఏ విధంగానూ దేశ డేటాపై భారత్ నియంత్రణను తగ్గించవని ఆయన హామీ ఇచ్చారు.

## హోర్ముజ్ జలసంధి దాటిన మరో భారత చమురు నౌక


**హోర్ముజ్ :**జలసంధిలో భారత నౌకలు సహా అనేక దేశాలకు చెందిన నౌకలు చిక్కుకు పోయిన సంగతి తెలిసిందే. అయితే, వాటిలో భారత నౌకలు ఒక్కొక్కటిగా జలసంధి దాటుతున్నాయి. ఇప్పటివరకు ఎనిమిది నౌకలు హోర్ముజ్ దాటగా.. ఇప్పుడు తొమ్మిదో నౌక కూడా హోర్ముజ్‌ను దాటినట్లు తెలుస్తోంది. గ్రీన్ ఆశ అనే ఎల్పీజీ కలిగిన నౌక ఆదివారం విజయ వంతంగా ఈ జలసంధిని దాటినట్లు తెలుస్తోంది. ఇది జలసంధిని దాటిన తొమ్మిదో భారత నౌక. ఇంతకుముందు గ్రీన్ శాన్వి అనే ఎనిమిదో నౌక శుక్రవారం హోర్ముజ్‌ను దాటింది. ఈ నౌకలో 46,650 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ ఉంది. ఈ నౌక గుజరాత్‌లోని దహేజ్ చేరుకోనుంది.గ్రీన్ ఆశ నౌక 24-36 గంటల్లో ఇండియన్ పోర్టు చేరుకోనుంది. మరోవైపు ఈ నౌకకు ఇండియన్ నేవీ రక్షణగా ఉంటోంది. 'ఉర్జా సురక్ష' పేరుతో ఆపరేషన్ చేపట్టిన ఇండియన్ నేవీ.. హోర్ముజ్ నుంచి వచ్చే మన



నౌకలకు రక్షణ కల్పిస్తోంది. ఆ నౌకలను కమ్యూనికేట్ చేయడం, నావిగేషనల్ గైడెన్స్ ఇవ్వడం చేస్తోంది. అయితే, సైనిక నౌకలకు ఈ మార్గంలో ప్రవేశం లేదు. అయితే, ఈ మార్గంలో చమురు నౌకలు వెళ్లేందుకు అవసరమైన సూచనలు, ఆదేశాల్ని మాత్రమే జారీ చేస్తాయి. ఇక, భారత నౌకలకు రక్షణ కోసం ప్రభుత్వం దౌత్య చర్యలు చేపట్టింది. ఇరాన్‌తో సంప్రదింపులు జరుపుతూ మన నౌకలు

## 45 రోజుల పాటు కాల్పుల విరమణ ప్రతిపాదన

**కైరో:** పశ్చిమాసియా సంక్షోభాన్ని(× ఆపేందుకు ఈజిప్ట్, పాకిస్థాన్, టర్కీ దేశాలు ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దళాలు చేస్తున్న దాడిని ఆపేందుకు ఆ దేశాలు ఓ ప్రతిపాదన చేసినట్లు తెలుస్తోంది. 45 రోజుల పాటు కాల్పుల విరమణ పాటించాలని ప్లాన్‌ను రెఢీ చేసినట్లు భావిస్తున్నారు. హోర్ముజ్ జలసంధి రీఓపెనింగ్ అంశంపై ఇరాన్, అమెరికా మధ్య తీవ్ర వార్ నడుస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆ యుద్ధానికి బ్రేక్ వేయాలంటే, 45 రోజల పాటు కాల్పుల విరమణ పాటించాలని పశ్చిమాసియా అధికారులు వెల్లడించారు. శాశ్వతమైన కాల్పుల విరమణ జరగాలంటే, తొలుత ఇరాన్, అమెరికా దేశాలు 45 రోజుల పాటు తాత్కాలిక కాల్పుల విరమణ ప్రతిపాదనకు అంగీకారం తెలుపాల్సి ఉంటుందని తెలుస్తోంది.ఇరాన్, అమెరికా మాత్రం ఇంత వరకు ఈ



ప్రతిపాదనపై ప్రకటన చేయలేదు. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరగాచి, పశ్చిమాసియా దౌత్యవేత్త స్టీవ్ విట్‌కాఫ్‌కు కాల్పుల విరమణ ఒప్పందం ప్రతిపాదన అందినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే తాత్కాలిక కాల్పుల విరమణకు ఇరాన్, అమెరికా అంగీకరిస్తాయా లేదా అన్న అంశంపై క్లారిటీ లేదు. అయితే ఆర్థిక నష్టాన్ని కల్పించే వరకు, దాడి చేయబోమని హామీ ఇచ్చే వరకు వెనుకడుగు వేసేది లేదని ఇరాన్ చెబుతోంది.

## పాకిస్థాన్ బెదిరింపులకు మోదీ స్పందించలేదు ప్రధాని రాజీనామా చేయాలి

**బంగాల్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మరోసారి విరుచు కుపడ్డారు. కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుం టామని పాకిస్థాన్ రక్షణ శాఖ మంత్రి హెచ్చరి స్తుంటే, మోదీ మౌనం వహించడం దారుణమన్నారు. బంగాల్ ఎన్నికల పర్యటనలో ఆయన ఆ విషయం గురించి ఎందుకు ప్రస్తావించలేదని మండిపడ్డారు. ఆయన బంగాల్‌లో జరిగే ఎన్నికలను పట్టించుకుంటారు కానీ, పాక్ బెదిరింపులకు పాల్పడినా ఒక్క మాట కూడా మాట్లాడరని దుయ్యబట్టారు. దాయాది దేశం బెదిరింపులకు మౌనం వహించినందుకు గానూ మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం నాడియా జిల్లాలో జరిగిన ఎన్నికల సభలో మమతా ఈ మేరకు వ్యాఖ్యానించారు"పాకిస్థాన్



రక్షణ శాఖ మంత్రి చేసిన ప్రేలాపణలను బంగాల్‌లో సభలో ప్రధాని ఎందుకు ప్రస్తావించలేదు? పాక్ కోల్‌కతాపై దాడి చేస్తామని చెప్పినప్పుడు, మేం కఠిన చర్యలు తీసుకుంటాం అని మోదీ ఎందుకు అనలేదు దేశానికి వచ్చే ఏ బెదిరింపునైనా మనం ఎలాగైతే అంగీకరించమో, అలాగే కోల్‌కతాకు వచ్చే హెచ్చరికలను కూడా మేం చూస్తూ ఊరుకోం"- మమతా బెనర్జీ, బంగాల్ ముఖ్యమంత్రిమరోవైపు, భవిష్యత్తులో భారత్ ఏదైనా దాడులకు పాల్పడితే, కోల్‌కతానూ లక్ష్యంగా చేసుకుంటామని ఇటీవల పాక్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ పేర్కొన్నారు. ప్రతిదాడులను ఆ ప్రాంతం వరకూ తీసుకెళ్తామ ంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎక్కడైనా కొంతమంది మృతదేహాలను పడేసి, వారు ఉగ్రవాదులేనని నమ్మించేలా భారత్ బూటకపు ఆపరేషన్ రూపొందించినట్లు నివేదికలు ఉన్నాయంటూ ఆయన ప్రేలాపణలు చేశారు. అయితే, వాటికి కచ్చితమైన ఆధారాలు ఆయన చూపలేదు.ఇది జరగడానికి ముందు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్థాన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇరాన్ యుద్ధాన్ని అవకాశంగా తీసుకొని పొరుగు దేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే ప్రతిస్పందన చాలా తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. ఇందుకు గానూ ఉరి సెక్టార్ దాడి తర్వాత జరిపిన సర్జికల్ స్ట్రైక్స్, పుల్వామా తర్వాత చేపట్టిన వైమానిక దాడులు, పహల్గాం దాడుల అనంతరం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లను ఆయన ఉదహరించారు. అయితే, ఈ హెచ్చరికల నేపథ్యంలో ఖవాజా తన అక్కసు వెళ్లగక్కారు. పహల్గాం ఘటన జరిగి ఏడాది కావస్తున్న నేపథ్యంలో భారత్ బెదిరింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. తమపై జరిగే దాడులను సమర్థంగా తిప్పికొడతామని ఆయన వ్యాఖ్యానించారు.

Edited,Printed,Published and Owned by Mare Chinnababu , Printed at sravanthi prienters , Rtc Cross Roads ,Hyderabad - 500020. Published at House No : 223 , Gajula Ramaram , Road 1, Hyderabad - 500020, Telangana. Editor : Mare Chinnababu , (TGTEL/33/B45017 ) e-mail : vaarthapatrika@gmail.com , Cell : 9490617567 , 99081 21111